సాక్షి 24|7

విశాఖ సిటీ

గురువారం 4-1-2018

సిట్.. చీట్ చేశారు

అవి పక్కా ప్రభుత్వ భూములు.. రెవెన్యూ రికార్డులు ఆ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి..

కానీ సిట్ దృష్టిలో అసలక్కడ ప్రభుత్వ భూములే లేవు!.. అలా అనే.. సిట్ సభ్యులు అటువైపు చూడనే లేదు..

అలా అని సిట్ బృందం పక్షపాతం వహించిందని అర్థం కాదు.. ఎందుకంటే భూమాయగాళ్లు.. చివరికి సిట్‌నూ మాయ చేశారు..

దానికి సమర్పించిన ప్రభుత్వ భూముల జాబితాలో ఆ 13 ఎకరాలు లేకుండా మేనేజ్ చేశారు.. సిట్ దృష్టి వాటిపై పడకుండా జాగ్రత్త పడ్డారు.. ఆనక ఎంచక్కా ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ వేసి తమ గుప్పిట్లో పెట్టుకున్నారు..

నగర శివారు పరదేశిపాలెంలో జాతీయ రహదారికి ఆనుకునే ఉన్న రూ.200 కోట్ల విలువైన ఈ భూ భాగోతంలో ముగ్గురు రియల్టర్లు.. ఓ టాస్క్‌ఫోర్స్ అధికారి సోదరుడు కీలక పాత్రధారులుగా ఉండగా.. రెవెన్యూ, టాస్క్‌ఫోర్స్ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించారు.

- సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం



పరదేశిపాలెంలో రియల్టర్లు కబ్జా చేసిన 13 ఎకరాల ప్రభుత్వ భూమి

- సిట్‌నే మాయ చేసిన భూమాయగాళ్లు
- ప్రభుత్వ భూముల జాబితా నుంచి 13 ఎకరాలను తప్పించారు
- రూ.200 కోట్ల విలువైన వాటిని గుప్పిట పట్టారు
- భూ రాబందులకు రెవెన్యూతో పాటు టాస్క్‌ఫోర్స్ అధికారి అండ
- ఆనక భూముల చుట్టూ ఫెన్సింగ్.. చదను కార్యక్రమాలు
- పరదేశిపాలెంలో జాతీయ రహదారి పక్కనే నయా దందా

- 2లో

త్రీ టౌన్ సీఐ సస్పెన్షన్



- మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు మేరకు చర్యలు
- ఉత్తర్వులు జారీ చేసిన సీపీ యోగానంద్

- 6లో

మృగాడిని శిక్షించాల్సిందే



- ప్రజాసంఘాలు, వైఎస్సార్ సీపీ నాయకుల డిమాండ్
- కేజీహెచ్‌లో బాధితురాలికి పలువురి పరామర్శ
- నిర్భయ కేసు నమోదు చేయాలని డిమాండ్
- బాలికపై అత్యాచార ఘటనపై నిరసన జ్వాల


- 5లో

అఘాయిత్యం కేసులో ముగ్గురి అరెస్ట్

బాలికలపై అత్యాచారాలు విచారకరం : రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ హైమవతి

నేడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

విశాఖసిటీ: రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ నగరంలో గురువారం పర్యటించనున్నారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకూ సర్క్యూట్ హౌస్‌లో ప్రజలు, ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి ఫిర్యాదులు, అభ్యర్థనలు స్వీకరిస్తారు. అనంతరం పెందుర్తి అట్రాసిటీ కేసుపై ఆర్డీవో, ఏసీపీతో చర్చించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్టీల్ ప్లాంట్ సమీపంలోని ఓ చర్చిలో జరిగే వివాహ కార్యక్రమంలో పాల్గొననున్న ఆయన సాయంత్రం 4 గంటలకు రైలులో రాజమండ్రి తిరుగు ప్రయాణం కానున్నారు.





షిట్.. చీట్ చేశారు




భూమి చుట్టూ వేసిన ఫెన్సింగ్

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం:

రాష్ట్రాన్ని కుదిపేసిన విశాఖ భూ కుంభకోణాలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే(సిట్) తప్పుదోవ పట్టించిన భూభాగోతం వెలుగులోకి వచ్చింది. గత ఏడాది జూన్‌లో విశాఖలో లక్ష ఎకరాలకు సంబంధించిన ఎఫ్‌ఎంబీలు, విలేజ్ మ్యాప్‌లు గల్లంతయ్యాయని జిల్లా అధికారులు చేసిన ప్రకటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే.

దీంతో ప్రభుత్వం భూ కుంభకోణాలపై వినీత్ బ్రిజ్‌లాల్ నాయకత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది. జూన్ 20న ఏర్పాటైన సిట్‌కు 2865 ఫిర్యాదులు అందగా.. వాటిలో 327 సిట్ పరిధిలో ఉన్నాయని లెక్కతేల్చారు. వాటిపై ఆర్నెల్లకు పైగా సాగిన విచారణ గత నెలాఖరుతో ముగిసింది. సిట్ దర్యాప్తు మంత్రులు, టీడీపీ ప్రజాప్రతినిధుల్లో భయం కలిగించకపోయినా.. అధికారవర్గాల్లో మాత్రం వణుకు పుట్టించింది. సీనియర్ ఐఏఎస్ అధికారులకు సిట్ నోటీసులు జారీ చేసిన వైనం జిల్లా ఉన్నతాధికార వర్గాల్లో గుబులు పుట్టించింది. కానీ కొంతమంది అధికారులు, రెవెన్యూ సిబ్బంది మాత్రం సిట్‌ను ఖాతరు చేయలేదు. పైగా దాన్నే తప్పుదోవ పట్టించారు. ప్రధానంగా విశాఖ రూరల్ మండలం పరదేశిపాలెంలో అక్రమార్కులతో కుమ్మక్కైన అధికారులు ప్రభుత్వ భూములను దగ్గరుండి కైంకర్యం చేయించారు.

ఎలా చేశారంటే...



అవి ప్రభుత్వ ఆ భూములేనని స్పష్టం చేస్తున్న రికార్డు

భూకుంభకోణాలపై విచారణ నేపథ్యంలో జిల్లా, విశాఖ నగర పరిధిలోని మొత్తం ప్రభుత్వ భూముల వివరాలను అధికార యంత్రాంగం సిట్‌కు సమర్పించింది. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయన్న వివరాలను జాబితాల రూపంలో ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు అందజేశారు. కానీ పరదేశిపాలెంలోని సర్వే నెంబర్ 183బై 1,2,3,4,5,6,7,9లోని 13ఎకరాల భూముల వివరాలను మాత్రం ప్రభుత్వ భూముల జాబితాలో చేర్చలేదు. వాటి వివరాలు సిట్ కూడా అందించలేదని విశ్వసనీయ సమాచారం. వాస్తవానికి 22బై ఏ రికార్డుల్లో ఇప్పటికీ అవి ప్రభుత్వ భూములుగానే నమోదై ఉంది. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ భూముల ధర వందల కోట్లలో ఉంది. సగటున అక్కడ ఎకరా ధర రూ.15 కోట్లు నుంచి రూ.16 కోట్లు ఉండగా.. మొత్తం 13ఎకరాల విలువ రూ.200 కోట్లుపైనే ఉంటుందని అంచనా. ఈ భూములపై కన్నేసిన మధురవాడకు చెందిన ముగ్గురు రియల్టర్లు, నగరంలోని ఓ టాస్క్‌ఫోర్సు అధికారి అండతో ఆయన సోదరుడు కలిసి.. ముందుగా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయ్యారు. సిట్‌కు అందజేసిన ప్రభుత్వ భూముల జాబితాలో వాటిని చేర్చకుండా మేనేజ్ చేశారు. సిట్ పరిశీలనలో లేకపోవడం, స్థానిక రెవెన్యూ అధికారులు అండదండలు ఉండటంతో ఆ 13ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేసి చక్కగా చదును చేసి దర్జాగా ఆక్రమించేశారు. ఇప్పటివరకు చిన్నాచితకా భూములను కొట్టేస్తున్న 'ఆ నలుగురు' ఇప్పుడు ఏకంగా రూ.200 కోట్ల విలువైన ప్రభుత్వ భూములకే ఎసరుపెట్టిన వైనం, సిట్‌నే చీట్ చేయించడం భూకుంభకోణాల్లో కొత్త కోణంగా పేర్కొనవచ్చు.

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	కొనుగోలు చేసిన షోరూం
మొదటి రూ॥ లక్ష విజేత	058034	Adhilaxmi	Cell Point
కన్సొలేషన్ బహుమతులు			
మొదటి బహుమతి	053078	Amar	Gothisons
రెండవ బహుమతి	055986	V. Ravindra Prasad	Lucky Shopping Mall
మూడవ బహుమతి	056545	Ch. Tanush Vardhan	Lucky Shopping Mall
నాల్గవ బహుమతి	053691	V. Varalaxmi	PGK Shopping Mall
ఐదవ బహుమతి	058014	Padma	Cell Point
ఆరవ బహుమతి	006418	P. Satyavathi	Lucky Shopping Mall





Main Sponsor by
VAIBHAV JEWELLERS

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

Supported by
LUCKY shopping mall Visakhapatnam

Powered by
Cell Point

సమర్పిస్తున్నాం

ప్రతి రోజూ ఒక లక్ష నగదు బహుమతి తోపాటు

మరెన్నో కన్సులేషన్ బహుమతులు, చివరి రోజు స్పెషల్ డ్రాలో 2 బైకులు పొందే అదృష్టవంతులు మీ కస్టమర్లే కావచ్చు...

7వ సాక్షి పండుగ సంబరాలు

23 డిసెంబర్ 2017 నుండి 6 జనవరి 2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి మళ్ళీ వచ్చింది.

వైభవ్ జ్యూయలర్స్ వారి సౌజన్యంతో సాక్షి సమర్పిస్తున్న అతిపెద్ద షాపింగ్ ఫెస్టివల్ సాక్షి పండుగ సంబరాలు మీ కోసం 7వ సారి వచ్చేసింది. గత ఆరు సంవత్సరాలుగా ఎంతో మంది లక్షాధికారులు అయ్యారు. అలాగే ఈ సంవత్సరం కూడా షాపింగ్ చేయండి లక్కీడ్రాలో రోజుకు ఒక లక్ష రూపాయల బహుమతి గెలుచుకోండి. అంతేకాక మీరు లక్కీడ్రాలో మరెన్నో బహుమతులు గెలుచుకోవచ్చు. డిసెంబర్ 23 నుండి క్రింది షోరూంలలో షాపింగ్ చేయండి లక్కీడ్రా కూపన్ పొందండి.

SPECIAL DRAWS
Vaishnavi Automobiles
OLIVE TVS

వివరాలకు : వి. గోపీకృష్ణ 9912222796

Co-Sponsors

SRI SRINIVASA YAMAHA | PPF పద్మపూజిత ఫైనాన్స్ & గ్రూప్ | ANR SHOPPING MALL TEXTILES & JEWELLERY | BOY LONDON Dwarakanagar, Visakhapatnam | bhoomatha | VARUN MOTORS PVT. LTD. MARUTI SUZUKI | SIRI VENKATESWARA Developers Pvt.Ltd. | MANGO HYUNDAI Drive with us... Thrive with us...

Gift Sponsors

TMC | GAYATRI HOME APPLIANCES Opp. Judge Court, Vizag 98491 33533 | CELKON Mobiles | Radio Partner RED FM 93.5 | 71 GOTHSONS | GOTHSONS Shopping Mall for all your Furniture, Home needs & Electronics | WHITE HOUSE FASHION FOR MEN | Anchoring Partner

గమనిక : వైభవ్ జ్యూయలర్స్, లక్కీ షాపింగ్ మాల్, సెల్‌పాయింట్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రకటించిన షోరూములలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్లు పొందండి.

నేటి డ్రా

వేదిక :
లక్కీ షాపింగ్‌మాల్, డాబాగార్డెన్స్
సమయం : సా॥ గం॥ 5.30 ని॥లకు

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా విజయ్‌బాబు

విశాఖసిటీ: విశాఖపట్నం ఆరో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా కొక్కెలగడ్డ విజయ్‌బాబుని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తరపున వచ్చే సివిల్ కేసులను ఇకనుంచి విజయ్‌బాబు పర్యవేక్షించనున్నారు. మూడు సంవత్సరాల పాటు ఈయనే ఏజీపీగా కొనసాగనున్నట్లు లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ జస్టిస్ సెక్రటరీ దుప్పల వెంకటరమణ తెలిపారు.

కరువు భత్యం పెంపు

మల్రిపాలెం: హార్బర్, పోర్టు పెన్షనర్లకు కరువు భత్యం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌదరి అప్పారావు తెలిపారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి మార్చి 31 వరకూ క్లాస్ 3, 4 పెన్షనర్లకు 4 శాతం, క్లాస్ 1, 2 అధికారుల పెన్షనర్లకు 3.5 శాతం పెరిగిందని తెలిపారు. అలాగే ఈ 6న పోర్టు ప్రాంగణంలోని శ్రమ శక్తి భవన్, పెన్షన్ కార్యాలయంలో పెన్షనర్స్ అదాలత్ సమావేశం జరగనుందన్నారు.

సిల్వర్ షీల్డుల పంపిణీ రేపు

మల్కాపురం: షిప్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగులకు ఈ 5న సిల్వర్ షీల్డులు అందించనున్నారని షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ ప్రతినిధి తుంపాల తాతారావు తెలిపారు. 2015 జూలై నుంచి 2017 మధ్య వ్యవధిలో రిటైర్డ్ అయిన విశ్రాంత ఉద్యోగులకు సంస్థ అవరణలోని హంసధ్వని ఆడిటోరియంలో షీల్డ్‌లు అందిస్తారన్నారు.

సీఎం పర్యటన నేడు

విశాఖసిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు నగరానికి రానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకుని 12.40 కు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వెళ్తారు. అక్కడ జరగనున్న జన్మభూమి–మా ఊరు గ్రామ సభలో పాల్గొని సాయంత్రం 5.40 గంటలకు తిరిగి విశాఖ చేరుకుంటారు. పోర్టు గెస్ట్ హౌస్‌లో రాత్రి బస చేసి 5వ తేదీ ఉదయం 9.15 గంటలకు నర్సీపట్నం మండలం ధర్మసాగరం చేరుకుంటారు. అక్కడ నిర్వహించే గ్రామ సభలో పాల్గొని, అనంతరం బొబ్బిలిలోని రాజా కళాశాల మైదానంలో జరిగే జన్మభూమికి హాజరవుతారు. తిరిగి సాయంత్రం 5.15 గంటలకు విశాఖ చేరుకుని సాయంత్రం 5.20 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వెళ్లనున్నారు.

ఎగ్జిబిషన్ నేడు

మధురవాడ: మధురవాడ శ్రీ వెంకటేశ్వర విద్యాపీఠ్‌లో ఇన్‌వెన్షన్, డిస్కవరీస్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు విద్యా సంస్థల ఛైర్మన్ వెంకటేష్ తెలిపారు. గురువారం ఉదయం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని పాఠశాలల విద్యార్థులు ఉచితంగా పాల్గొనవచ్చని చెప్పారు. 150మంది శాస్త్రవేత్తల ఫొటోలు, నమూనాలతో ప్రదర్శన ఉంటుందన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటల నుంచి సర్క్యూట్ హౌస్‌లో ఎస్సీ ఎస్టీ సంఘాల ఫిర్యాదుల్ని స్వీకరించనున్న ఎస్సీ ఎస్టీ కమిషనర్ ఛైర్మన్ కారెం శివాజీ.
- ఉదయం 10 గంటలకు మూగ బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా.
- సాయంత్రం 3.45 గంటలకు అప్పూఘర్‌లోని హెలెన్ కెల్లర్ మెమొరియల్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్‌లో లూయిా బ్రెయిలీ 209 జయంతి ఉత్సవాలు
- సాయంత్రం 5 గంటలకు వైజాగ్ సింగర్స్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలో అడగనా మాననా అమ్మాయి సినీ సంగీత విభావరి.
- ఉదయం 10 గంటల నుంచి పీఎస్‌వై అకాడెమీ ఆధ్వర్యంలో మధురవాడలోని అయ్యప్పనగర్ రోడ్‌లో మెగా జాబ్ మేళా.
- సాయంత్రం 5.30 గంటలకు విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో పౌర గ్రంథాలయంలో అరుణ కిరణాలు పద్యనాటకం.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	30,220
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	28,100
వెండి కిలో ధర	39,900

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	390.00
విజయనగరం	394.00
శ్రీకాకుళం	394.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





2 కంట్రీస్ : జ్యోతి: విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00, 2.30, 6.15,9.30, **వీమ్యాక్స్** స్క్రీన్–3,11.00, 2.30, 6.30, 9.30, **శ్రీరామా :** విశాఖపట్నం 2552445, 11.00, 2.45, 6.15, 9.30, **సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

ప్రాజెక్ట్ జెడ్ : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562 480, 11.00, 2.30, 6.30, 9.15,

ఒక్క క్షణం : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 (104 ఏరియా) ఫోన్: 2558658, 11.00, 2.15, 6.00, 9.00, **కామేశ్వరి :** మద్దిల పాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **మ్యాక్స్** స్క్రీన్–1,11.00, 2.30, 6.15, 9.45,

Hello(అఖిల్) : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, **ఊర్వశి :** కంచరపాలెం, 10.45, 1.45, 5.45, 9.00, **శ్రీవెంకటేశ్వర :** విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, **సంగం :** విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15,**సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్**

Tiger (zinda Hai) : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,**రమాదేవి:** విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30, 3.00, 6.45, 10.00, **,సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,**

MCA : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35. 8.40,**జగదాంబ :** ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, **కిన్నెర :** మద్దిల పాలెం: 6525600, 11.00, 2.30, 6.15,9.45, **మ్యాక్స్** స్క్రీన్–2,11.00, 2.30, 6.15, 9.45, **గోకుల్,** విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, **శ్రీకన్య** విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, **చిత్రాలయ ఐనాక్స్, వరుణ్, సీఎంఆర్,**

లచ్చి : వెంకటేశ్వర : ఫోన్: 2565566, 11.00, 2.30, 6.15, 9.30,

జవాన్ : పరమేశ్వరి : కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45.

ఉన్నది ఒకటే జిందగీ : శరత్ విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45,

రాజా ది గ్రేట్ : శ్రీకాంతి : 11.00, 2.45, 6.15, 9.30.

తిరుమల సమాచారం



- తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

- గదుల వివరాలు:
- ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
- రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
- రూ.100 గదులు– 55 ఖాళీ ఉన్నాయి
- రూ.500 గదులు– 10 ఖాళీ ఉన్నాయి
- సేవలు
- సహస్ర దీపాలంకరణ– 240 ఖాళీ ఉన్నాయి
- వసంతోత్సవం–150 ఖాళీ ఉన్నాయి
- ఆర్జిత బ్రహ్మోత్సవం –200 ఖాళీ ఉన్నాయి
- గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

29.4°/21.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేలింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

మృగాడిని శిక్షించాల్సిందే

గిరిజన మూగ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన మృగాడిని కఠినంగా శిక్షించాలని పలు ప్రజా సంఘాలు, వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దళిత హక్కుల పోరాట సమితి నాయకులు గాజువాకలో ధర్నా చేపట్టి బాధితురాలికి బాసటగా నిలిచారు. మరోవైపు కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలిని వైఎస్సార్‌సీపీ మహిళా నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే జరిగిన దురాగతాన్ని గోప్యంగా ఉంచేందుకు యత్నించిన యాజమాన్యాన్ని మాత్రం కావాలనే పోలీసులు తప్పించారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

- ప్రజాసంఘాలు, వైఎస్సార్ సీపీ నాయకుల డిమాండ్
- కేజీహెచ్‌లో బాధితురాలికి పలువురి పరామర్శ

మూగరోదనపై మౌనమేల..?

- పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు
- యాజమాన్యాన్ని కావాలనే తప్పించారనే అనుమానాలు

అగనంపూడి(గాజువాక): మైనర్ బాలికపై అఘాయిత్యం కేసు నీరు గార్చడంలో పోలీసుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెక్యూరిటీ అధికారితోపాటు బస్సు డ్రైవర్‌ను అరెస్టు చేసిన పోలీసులు అసలు మైనర్‌ను విధుల్లో ఎలా చేర్చుకున్నారనే దానిపై మాత్రం దృష్టి సారించనేలేదు. సంఘటన జరిగిన సందర్భంలో కేసు రాజీ చేసేందుకు యాజమాన్య ప్రతినిధులే రాయబేరాలు కుదర్చినా వారిని ఎందుకు వదిలేసినట్టు అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కేవలం ముగ్గురిని అదుపులోకి తీసుకోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హెచ్‌బీఎల్ ప్రతినిధులు కంపెనీ పరువు పోతుందని భావించి వారే సెక్యూరిటీ అధికారితో వెలగట్టి డబ్బులు సమకూర్చారని భోగట్టా. కాని వారి జోలికి వెళ్లకుండా కేవలం మైనర్‌తో పనులు చేయించుకోవడం (బాల కార్మికులతో పనులు చేయించుకోవడం)పై చిన్నపాటి కేసుతో సరిపెట్టారని ప్రచారం జరుగుతోంది. మైనర్‌ను పనిలోకి పెట్టుకోవడం ఒక తప్పయితే... మైనర్‌కు పాస్ మంజూరు కోసం ఆమె ఏ పత్రాలు సమర్పించింది అనే విషయాలు కూడా పరిగణలోకి తీసుకోలేదు. రాయబేరాలు మొత్తం హెచ్‌బీఎల్ కంపెనీ ప్రతినిధుల సమక్షంలో జరిగాయని తోటి కార్మికులే చెబుతున్నారు. అలాంటప్పుడు కంపెనీ ప్రతినిధుల జోలికి ఎందుకు వెళ్లలేదు? కేసును పోలీసులు పక్కదారి పట్టించి నీరు గార్చడానికే ఇలా చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెతుతున్నాయి.

సెజ్‌లోని కంపెనీల్లో మైనర్లు!

ఇదిలా ఉంటే దువ్వాడ సెజ్‌లోని కంపెనీల్లో కనీస వేతనాలు అమలు చేయడం లేదని, కాంట్రాక్టు కార్మికులకు అయితే రూ.3వేల కూడా చెల్లించే పరిస్థితి లేదని చెబుతున్నారు. మైనర్లకు తక్కువ డబ్బులు చెల్లిస్తే సరిపోతుందని భావించి వారిని ఈ పనులకు వినియోగిస్తున్నారని తెలిసింది. ఇటువంటి వాటిపై కార్మిక శాఖ అధికారులు కూడా కన్నెత్తి చూడడం లేదు. ఈ క్రమంలోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు

అఘాయిత్యం కేసులో ముగ్గురి అరెస్ట్

అగనంపూడి (గాజువాక): గిరిజన బధిర బాలికపై అత్యాచారం చేసి, కేసు నీరు గార్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై దువ్వాడ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దువ్వాడ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు వెల్లడించిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసకు చెందిన సీహెచ్.విశ్వనాథం దువ్వాడ సెజ్‌లోని హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో బస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 30న ఒంటరిగా తోట పనులు చేసుకుంటున్న గిరిజన, మైనర్, బధిర బాలికను సమీపంలోని బస్సులోకి లాక్కొని వెళ్లి అత్యాచారం చేశాడు. ఆమెను వివస్త్రను చేసి కోరిక తీర్చుకున్నాడు. అనంతరం బాధితురాలు ఏడుస్తూ పరుగు తీయడంతో ఆమెతోపాటు పనిచేస్తున్న మహిళలు విషయం తెలుసుకొని సెక్యూరిటీ సిబ్బందికి వివరించారు. అయితే విషయం బయటకు పొక్కితే కంపెనీతోపాటు సెజ్‌కు చెడ్డ పేరు వస్తుందని సెజ్ ఏఎస్‌వో ప్రకాశరావు, బస్సు యజమాని ఎం.అప్పలరాజు బాధితురాలికి లక్ష రూపాయలు చెల్లించారు. సంఘటన రోజు బాధితురాలు ధరించిన దుస్తులను తీసుకొని కాల్చేశారు. అయితే అనంతరం విషయం బయటకు పొక్కడంతో దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అఘాయిత్యానికి పాల్పడిన విశ్వనాథం, కేసు మాఫీ చేయడానికి వెలగట్టిన సెజ్ ఏఎస్‌వో ప్రకాశ్‌రావు, బస్సు యజమాని ఎం.అప్పలరాజులను అరెస్టు చేసి న్యాయం స్థానంలో బుధవారం హాజరుపర్చారు. విశ్వనాథంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, మానభంగం, నిర్భయ కేసులు, కంపెనీ యాజమాన్యంపై బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న కేసు నమోదు చేసినట్టు ఏసీపీ తెలిపారు. అలాగే సంఘటనకు సంబంధించి బాధితురాలి శీలానికి వెలగట్టిన లక్ష రూపాయలతోపాటు బస్సును సీజ్ చేశామని తెలిపారు. కేసును ఎస్సీ, ఎస్టీ సెల్ ఏసీపీ ప్రవీణ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు. సమావేశంలో గాజువాక సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు పాల్గొన్నారు.



ధర్నాలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

బాధితురాలికి అండగా నిలవాలి

గాజువాక: ముక్కుపచ్చలారని గిరిజన మూగ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని, ఆ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా సెటిల్‌మెంట్ చేయడానికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్), ఏపీ మహిళా సమాఖ్య ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. కూర్మన్నపాలెం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన ఈ ధర్నాలో ప్రసంగించిన నాయకులు బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటరావు మాట్లాడుతూ అత్యాచారానికి పాల్పడిన చింతాడ విశ్వనాథం మానవ మృగమని ధ్వజమెత్తారు. ఈ కేసు మాఫీ చేయడానికి ఎస్‌ఈజెడ్ అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నిందితుడిని, అతడికి మద్దతు పలికిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఏపీ మహిళా సమాఖ్య నగర గౌరవ అధ్యక్షురాలు బి.పరమేశ్వరి మాట్లాడుతూ దోషులను నిర్భయ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధిలో శిక్షించాలని డిమాండ్ చేశారు. అత్యాచార దోషుల పురుషత్వాన్ని తొలగించాలన్న మహిళా కమిషన్ ఆదేశాలను అమలు జరపాలన్నారు. బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చింతయ్య, పుల్ జాన్ టోప్పో, సాంబారీ భర్లా, తుఫాన్ కుమార్, బి.విజయలక్ష్మి, కె.లక్ష్మి, ఎన్.అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయ కేసు నమోదు చేయాలి

వైఎస్సార్ సీపీ మహిళా నాయకుల డిమాండ్



బాలికను పరామర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

డాబాగార్డెన్స్/పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ): గిరిజన మూగ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై నిర్భయ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరీ, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ డిమాండ్ చేశారు. ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో నడుస్తున్న కంపెనీలో ఇంతటి ఘోరం జరగడం దారుణమన్నారు. సరైన శిక్షలు పడకపోవడం వల్లే మగాళ్లు మృగాళ్లగా తయారవుతున్నారని ఆరోపించారు. జగదాంబ జంక్షన్ సమీపాన పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లైంగిక దాడికి పాల్పడిన, అందుకు సంహకరించిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ సాధికారత అంటూ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ పాలనలో మహిళలపై దాడులు పెద్ద ఎత్తున జరుగుతున్నా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే మహిళలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తనయుడు అప్పలనాయుడు అనూయయులు ఓ మహిళను వివస్త్రను చేసి నెల రోజుల కాక ముందే... గిరిజన బాలికపై అత్యాచారం జరగడం హేయమన్నారు. బాధితురాలి తరపున వైఎస్సార్ సీపీ పోరాడుతుందన్నారు. ఘటనకు సంబంధించి హెబీఎల్ పవర్ సిస్టమ్స్ విశాఖ యూనిట్ ఇన్‌చార్జి ఉమాపతిని, సెక్యూరిటీ ఇన్‌చార్జి సూర్యప్రకాష్‌రావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పీలా వెంకటలక్ష్మి, శ్రీదేవి వర్మ, మళ్ల ధనలత, మహిళా విభాగం అధికార ప్రతినిధి యువశ్రీ, నగర అధికార ప్రతినిధి మేరుగు మాల శ్రీదేవి, మైనార్టీ విభాగం ప్రతినిధి షబీర బేగం, సాంస్కృతిక విభాగం ప్రతినిధి రాధా తదితరులు పాల్గొన్నారు.

రూ.20లక్షల పరిహారమివ్వాలి

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న సదరు మైనరు బాలికను బుధవారం పరామర్శించారు. అనంతరం యువతి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ నాయకులు మీడియాతో మాట్లాడారు. బాలికకు ప్రభుత్వం రూ.20లక్షలు నష్టపరిహారంగా చెల్లించాలని, అమ్మాయితో పాటు ఆమె కుటుంబానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల విశాఖ రైల్వే న్యూ కాలనీలో పట్టపగలు మతిస్థిమితం లేని మహిళపై తాగిన మైకంలో ఒక యువకుడు చేసిన అత్యాచారాన్ని మరువక ముందే మరొక సంఘటన జరగడం విచారకరమన్నారు. పటిష్టమైన పోలీసు వ్యవస్థ లేకపోవడం వల్లనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బాలికలపై అత్యాచారాలు విచారకరం

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ హైమవతి
- విశాఖలో గిరిజన బాలికకు పరామర్శ



కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ హైమవతి, సభ్యులు

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ): విశాఖ నగరంలో అత్యాచారాలు తరచూ జరుగుతుండడం విచారకరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్‌పర్సన్ హైమవతి విచారం వ్యక్తం చేశారు. దువ్వాడ సెజ్‌లో గిరిజన మూగ బాలికపై అత్యాచారం జరిగిన సంఘటనపై స్పందించిన ఆమె బుధవారం బాధిత బాలికను పరామర్శించేందుకు కేజీహెచ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మైనర్‌లను పనిలో పెట్టుకుంటున్న కంపెనీ యాజమాన్యం తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తోందని, దీన్ని బాలల హక్కుల కమిషన్ క్షమించదన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యానికి నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రస్తుతం బాలిక వైద్యుల సంరక్షణలో కేజీహెచ్‌లో వైద్య సేవలు పొందుతోందని చెప్పారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినందున బాధితురాలికి తమ కమిటీ తరపున రూ. లక్ష నష్టపరిహారం అందిస్తామన్నారు. సంఘటనపై పూర్తి స్థాయి నివేదిక అందజేయాలని బాలల హక్కుల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

అదే తీరు..నిరసనల హోరు

- రెండోరోజు జన్మభూమి కార్యక్రమంలోనూ పెల్లుబుకిన ప్రజల అసంతృప్తి
- కొనసాగిన నిలదీతలు..నిరసనలు



గాజువాకలో వైఎస్సార్‌సీపీ నాయకులతో వాగ్వాదం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు

సాక్షి, విశాఖపట్నం: జన్మభూమి మావూరు కార్యక్రమంలో రెండోరోజు నిరసనలు కొనసాగాయి. జన్మభూమి పేరుతో ముఖ్యమంత్రి అధికారులను ఇబ్బంది పెడుతున్నారన్నారని, అయినా అధికారులు కష్టపడి పనిచేస్తున్నారంటూ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి సీహెచ్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. విశాఖ ఒకటో వార్డులో జరిగిన జన్మభూమిసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆరిలోవలో జూనియర్ కళాశాల, రైతు బజారు ఏర్పాటు చేయాలని, ఇవి ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఇచ్చిన హామీలంటూ సీపీఐ నాయకులు మంత్రిని నిలదీశారు.

- గాజువాకలో జరిగిన సభలో సమస్యలు చెప్పడానికి వేదిక వద్దకు వచ్చిన వార్ని టీడీపీ కార్యకర్తలు, పోలీసులు అడ్డుకున్నారు. తమకు సంక్షేమ పథకాలు, స్కీములు అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పుకునే అవకాశం ఇవ్వని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ ప్రభుత్వానికి ఇదే చివరి జన్మభూమి అంటూ 64వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షురాలు పల్లా చినతల్లి పేర్కొనడంతో మైకు లాక్కొని ఆమెను బలవంతంగా అక్కడ నుంచి పంపించివేశారు. ఆమెతో టీడీపీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు.
- కె.నగరపాలెం పంచాయతీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో 'మంగమారిపేట కొండప్రాంతంలో మత్స్యకారులు ఇళ్లు నిర్మించుకుంటే పోలీసు బలగాలతో నేలమట్టం చేశారు.. సంపన్నులు బీచ్ ఒడ్డున మేడలు కట్టుకున్నా అధికారులెందుకు చర్యలు తీసుకోరు? పేదలకే నా సీఆర్‌జెడ్ నిబంధనలు' అంటూ వైఎస్సార్‌సీపీ నాయకుడు వాసుపల్లి నల్లబాబు తహసీల్దారు గంగాధర రావును నిలదీశారు.
- హుకుంపేట మండలం వాల్డా గ్రామంలో ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావును స్థానిక సమస్యలపై గిరిజనులను నిలదీశారు. నాలుగేళ్లగా ఒక్క హామీ కూడా అమలు చేసిన పాపాన పోలేదంటూ కిడారిపై మండిపడ్డారు. సర్దిచెప్పేందుకు ఎంతగా ప్రయత్నించినా వారు చాలా సేపటి వరకు శాంతించలేదు. సీపీఎంకు చెందిన ఎంపీటీసీ సభ్యుడు ధర్మయ్యదొర తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరినా ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో సభను బాయ్‌కాట్ చేసి తమ అనుచరులతో బయటకు వెళ్లిపోయారు.

ఎమ్మెల్యే గిడ్డికి చుక్కెదురు



గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరి

పార్టీ ఫిరాయించిన పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తీరుపై జన్మభూమి కార్యక్రమాల వేదికగా ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. బుధవారం పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీలో నిర్వహించాల్సిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే ఈశ్వరి బృందాన్ని పంచాయతీ గిరిజనులు అడ్డగించారు. పాడేరు–చోడవరం ప్రధాన రహదారిలోని కందమామిడి కూడలి నుంచి బంగారుమెట్ట వరకు పదిహేనేళ్ల క్రితం వేసిన తారురోడ్డు పూర్తిగా పాడైపోయిందని, ఈ విషయంపై గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో ఐదవ విడత జన్మభూమిని తాము బహిష్కరిస్తున్నామని పంచాయతీ సర్పంచ్ పాంగి నాగరాజు ముందుగానే ప్రకటించారు. బుధవారం ఉదయం 9గంటలకు కందమామిడి జంక్షన్ వద్ద సర్పంచ్ నాగరాజు, గిరిజన సంఘం నాయకులు ఎం.ఎం.శ్రీను, ఎల్. సుందర్‌రావు, పాలికి లక్కు, 21 గ్రామాల గిరిజనులు రోడ్డుపై బైఠాయించారు. ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అక్కడను రావడంతో గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, నెలరోజుల్లో రోడ్డు నిర్మిస్తానని, నిర్మించకపోతే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. కాని అందుకు లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని గిరిజనులు పట్టుబడటంతో ఆమె ఆవేశంతో ఊగిపోయారు. ఇకచేసేది లేక కూర్చొన్న గిరిజనుల మధ్య నుంచి ఆమెను నడుకుచుకుంటూ రోడ్డు నిర్మాణానికి మీరే అడ్డంకి అని నినాదిస్తూ వనుగుపల్లికి వెళ్లారు.

ఇంత అన్యాయమా?



ఇది చాలా అన్యాయం. ప్రజల సమస్యలను చెబుతుంటే మైక్‌ను ఆపేస్తారా. ఇది ఎంతటి దుర్మార్గం. ఇక్కడ కొచ్చి ప్రజల సమస్యలను చెప్పకుండా ప్రభుత్వానికి భజన చేయమంటారా? ప్రజల సమస్యలను చెబితే ఇక్కడి ప్రజాప్రతినిధులకు, టీడీపీ కార్యకర్తలకు నచ్చడంలేదు. అందుకే వారు నేను మాట్లాడుతున్నప్పుడు మైక్‌ను కూడా కట్ చేశారు. వారికి ప్రజలు బుద్ధి చెప్పేరోజు ఎంతో దూరంలో లేదు.

– పల్లా చినతల్లి, మాజీ కౌన్సిలర్,
వైఎస్సార్ సీపీ నాయకురాలు

సొంతింటి కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా..



నేను డ్రైవర్‌గా పని చేస్తున్నాను. గాజువాకలో 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాను. ఇప్పటి వరకు సొంత ఇల్లు లేదు. ఇల్లు కేటాయించాలని కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరుగుతున్నా. ప్రతిసారి జన్మభూమిలో దరఖాస్తు చేస్తున్నాను. అయినా ఎవరూ పట్టించుకోవడంలేదు.

– తుంపాల శ్రీరాములు,
పాతగాజువాక

పింఛను కోసం ప్రదక్షిణలు



నా వయస్సు 68 సంవత్సరాలు. నా ఆధార్ కార్డులోను, రేషన్ కార్డులోను కూడా వయస్సు కరెక్టుగానే ఉంది. వృద్ధాప్య పింఛను ఇవ్వాలని నాలుగేళ్లుగా తిరుగుతున్నాను. ఎమ్మెల్యేను కూడా అడిగాను. అయినప్పటికీ నా మొర ఎవరూ వినడంలేదు. వీళ్లు(టీడీపీ కార్యకర్తలు, పోలీసులు) మాత్రం మమ్మల్ని స్టేజి దగ్గరకు వెళ్లనివ్వడంలేదు.

– తవిటయ్య, జోగవానిపాలెం

త్రీ టౌన్ సీఐ సస్పెన్షన్

- మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించారన్న ఫిర్యాదు మేరకు చర్యలు
- ఉత్తర్వులు జారీ చేసిన సీపీ యోగానంద్



సస్పెండ్ అయిన బెండి వెంకటరావు

విశాఖ క్రైం: ఓ కేసు విషయంలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో లాండ్ అండ్ ఆర్డర్ సీఐ బెండి వెంకటరావును సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో తన భర్తపై ఫిర్యాదు చేయడానికి ఆ మహిళ మూడో పట్టణ పోలీసు స్టేషన్‌కు వచ్చింది. ఆ సమయంలో సీఐ వెంకటరావు అసభ్యకరంగా ప్రవర్తించారంటూ బాధిత మహిళ సీపీ టి.యోగానంద్‌కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ప్రాథమిక విచారణలో లభ్యమైన సాక్ష్యాధారాల ప్రకారం సీఐను సస్పెండ్ చేస్తున్నట్టు సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. 2015 ఆగస్టు నుంచి వెంకటరావు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

ఇద్దరు సీఐల బదిలీ



సీఐ మళ్ల శేషు

నగర కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు సీఐలకు బదిలీ అయింది. ఈ మేరకు బుధవారం పోలీస్ కమిషనర్ యెగానంద్ ఉత్తర్వులు జారీచేశారు. సస్పెండ్‌కు గురైన మూడో పట్టణ సీఐ బండి వెంకటరావు స్థానంలో స్టీల్‌ప్లాంట్ సీఐగా పనిచేస్తున్న మళ్ల శేషును నియమిస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. విజయనగరంలో వెయిటింగ్‌లో ఉన్న లీలారావును స్టీల్‌ప్లాంట్ సీఐగా(తాత్కాలిక)గా బదిలీ చేశారు.

మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా మూర్తి



మూర్తి

విశాఖ క్రైం: నగర కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్ స్టేషన్ ఏసీపీగా డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్.మూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్‌కు చెందిన మూర్తి శ్రీకాకుళం జిల్లాలోని కోటబొమ్మాళి, టెక్కలి, నందిగాం, శ్రీకాకుళం తదితర స్టేషన్‌లలో పనిచేశారు. 2008లో సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, టెక్కలి, పాతపట్నంలో సీఐగా పనిచేశారు. అనంతరం విశాఖ జిల్లాలోని అనకాపల్లిలో పనిచేశారు. తర్వాత పోలీస్ కమిషనరేట్‌కు బదిలీపై వచ్చారు. త్రీ టౌన్‌లో ట్రాఫిక్ సీఐగా, నాలుగో పట్టణ లా అండ్ ఆర్డర్ సీఐగా పనిచేశారు. 2014లో డీఎస్పీగా ప్రమోషన్ రావడంతో అనకాపల్లి మహిళా పోలీస్‌స్టేషన్‌లో పనిచేశారు. కొద్ది నెలలు సిట్ దర్యాప్తు బృందంలో కూడా పనిచేశారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలోని మహిళా పోలీస్‌స్టేషన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీపీ యోగానంద్‌కు, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు అన్యాయం చేసే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన పాపారావు అనకాపల్లి మహిళా పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

ముగ్గురు జీవీఎంసీ ఇంజినీర్లపై విచారణ

విశాఖసిటీ: మహా విశాఖనగర పాలక సంస్థలో పనిచేసిన ఇంజినీర్లు చేసిన అవకతవకతలపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో మెకానికల్ విభాగంలో ఇంజినీర్లుగా పనిచేసిన సమయంలో మెషినరీ కొనుగోళ్ల విషయంలో జారీ చేసిన టెండర్లలో ముగ్గురు అధికారులు అవకతవకలకు పాల్పడినట్లు జీవోలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అప్పట్లో ఏఈగా పనిచేసి ప్రస్తుతం డిప్యూటీఈఈ(మెకానికల్)గా పనిచేస్తున్న ఈ.వెంకటరావు, డిప్యూటీ ఈఈగా పనిచేసి రిటైర్ అయిన బి.కోటేశ్వరరావు, ఈఈగా పనిచేసి రిటైర్ అయిన వై.సైమన్‌రాజులు కలిసి ఈ అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. ఒకే వ్యక్తి నుంచి టెండర్లు తీసుకొని ఎస్టిమేట్లు ప్రిపేరు చేశారనీ, దీనివల్ల జీవీఎంసీకి రూ.17,39,424 నష్టం వచ్చినట్లు గుర్తించిన విజిలెన్స్ అధికారులు దీనిపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈ అవకతవకలపై శాఖా పరమైన విచారణ చేపట్టేందుకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులు సిద్ధమయ్యారు. విజిలెన్స్ విచారణలో పేర్కొన్న అంశాలపై 10 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ముగ్గురు ఇంజినీరింగ్ అధికారులకూ ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కరికల వలవన్ జీవోలో పేర్కొన్నారు.

చీటీల పేరుతో రూ.4 కోట్లకు టోకరా



నిందితుడు కొట్యాడ దేముడు

ఎన్‌ఏడీ జంక్షన్(విశాఖ పశ్చిమ): చీటీల పేరుతో రూ.4 కోట్లకు టోకరా వేసిన సంఘటన బుచ్చిరాజుపాలెంలో చోటు చేసుకుంది. ఎయిర్ పోర్ట్ జోన్ సీఐ ప్రభాకర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బుచ్చిరాజుపాలెం భాష్యం పాఠశాల వెనక వీధిలో కొట్యాన దేముడు కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఎక్కడి నుంచో వచ్చిన ఆయన స్థానికులతో మంచిగా ఉంటూ చీటీలు వేయడం ప్రారంభించాడు. ఆరేళ్లు అందరిని బాగా నమ్మించాడు. సుమారు రూ.4 కోట్లు సొమ్ము చేరడంతో గుట్టు చప్పుడు కాకుండా ఉడాయించారు. దేముడు భార్య స్థానికంగా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తుండేది. ఆమె కూడా ఇటీవలే తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రస్తుతం వారి ఇంటి తలుపులు వేసి ఉన్నాయి. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్ట్ జోన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతానికి 25 మంది బాధితులున్నారని పోలీసులు చెబుతున్నారు. దేముడు ఆచూకీ తెలిసిన వారు ఎయిర్ పోర్ట్‌జోన్ సీఐ ప్రభాకర్ ఫోన్ నంబర్ 94409 04350, పోలీస్ స్టేషన్ నంబర్ 73822 96914లకు సమాచారమివ్వాలని కోరారు.

కేజీహెచ్‌లో గుర్తుతెలియని వృద్ధుడి మృతి



కేజీహెచ్‌లో మృతిచెందిన వృద్ధుడు

పెదవాల్తేరు(విశాఖతూర్పు): కేజీహెచ్‌లో చికిత్సపొందుతున్న గుర్తు తెలియని వృద్ధుడు మరణించాడు. ఇసుకతోట జాతీయ రహదారి పక్కన పడిపోయిన ఉన్న ఓ వృద్ధుడ్ని కొందరు పాదచారులు గత నెల 4న ఎంవీపీ పోలీసులు సహాయంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వృద్ధుడు(59) బుధవారం ఉదయం మరణించాడు. ఈయన సంబంధీకులు ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలని ఎంవీపీ పోలీసులు కోరారు. కేసును ఎంవీపీ స్టేషన్ సీఐ ఎం.మహేష్ దర్యాప్తు చేస్తున్నారు.

ఏదీ భరోసా?



- అగ్నిప్రమాదంలో ఆహుతైన పూరిళ్లు
- మంజూరు కాని 'ఎన్టీఆర్ భరోసా'
- మూడేళ్లుగా మొండిగోడల మధ్యనే జీవనం
- కనికరించని జన్మభూమి కమిటీలు



నిలువనీడ కల్పించాలంటున్న బాధితులు

మూడేళ్లుగా ఇదే పరిస్థితి : కాలిన ఇంటి మొండిగోడలపై పరదాలు

తగరపువలస: 2015, మార్చి 14.. భీమిలి మండలం తాటితూరు పంచాయతీ యాతపేట.. ఇళ్లలో పెద్దవారంతా కూలిపనులకు వెళ్లిపోయారు. పాఠశాలలకు సెలవు కావడంతో చిన్నారులు మాత్రం ఇంటివద్దే ఉన్నారు. అకస్మాత్తుగా మంటలు రేగాయి.. ఏం జరిగిందో తెలుసుకునే లోపే దగ్గర దగ్గరగా ఉన్న 15 ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. నాయకులు, అధికారులు అందరూ వచ్చారు.. ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో ఊరట చెందారు నిరుపేదలు. తక్షణసాయం ఇవ్వడంతో పొంగిపోయారు. ఆ ఆనందం ఎంతోకాలం నిలవలేదు. ఆ రోజు తర్వాత వారి గురించి పట్టించుకున్న వారు లేరు. గూడు ఊసు లేదు.

కాళ్లరిగేలా తిరిగినా..

బాధితులు అప్పటి నుంచి భీమిలిలోని తహసీల్దారు కార్యాలయం, కలెక్టరేట్, మంత్రి గంటా కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారు. అయినా పంచాయతీ పాలకవర్గం మొదలుకుని మంత్రి వరకు ఎవరూ బాధితులకు భరోసా కల్పించలేకపోయారు.

దయనీయం కాలిపోయిన రెండు మిద్దె ఇళ్ల గోడలపై పరదాలు వేసుకుని ఇద్దరు, చిన్నపాకలు వేసుకుని వాటిపై పరదాలతో వర్షం, ఎండల నుంచి రక్షణ పొందుతూ మరికొందరు, పరాయి పంచన కొందరు జీవనం గడుపుతున్నారు. మిగతా గ్రామాలకు దూరంగా ఉన్న పంచాయతీ కావడంతో అద్దెకు కూడా లేకపోవడం వల్ల మరింత కష్టమవుతోందని చెబుతున్నారు బాధితులు. దీంతో వారిలో ముగ్గురు అప్పు చేసి ఎలాగో పునాదుల వరకు కట్టుకున్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటికీ బిల్లులేమీ ఇవ్వకపోవడంతో అవి అలానే మిగిలిపోయాయి.

మేడలున్న వారికే ఇళ్లా?

రెక్కాడితే కాని డొక్కాడని తమ కుటుంబాలకు జన్మభూమి కమిటీలు న్యాయం చేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం కూడా మేడలున్నవారికి, టీడీపీ నాయకుల వత్తాసు ఉన్నవారికే ఇళ్లు మంజూరు చేస్తోందని ఆరోపిస్తున్నారు. తమకు వేరే దారి లేదని, నిరసనే శరణ్యమని అంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలైన జన్మభూమి సభలను బహిష్కరించడమో లేదా ప్రతిపక్షాలు సహకరిస్తే ఆందోళనకు దిగడమో చేయాలని నిర్ణయించుకున్నారు.

పునాదుల ఫొటోలు తీస్తే డబ్బులిస్తారనుకున్నాం



ఎన్నాళ్లని పరాయి పంచన ఉంటాం? అందుకే అప్పు చేసి ఇల్లు కట్టుకుందామని పునాదులు వేస్తే ఫొటోలు తీశారు..కానీ డబ్బులు ఇవ్వలేదు. కూలిపనులకు వెళ్లకపోతే పొయ్యిలో పిల్లి పడుకుంటుంది. ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చినా మాకు న్యాయం జరగలేదు.

– చుక్క మాతమ్మ, బాధితురాలు.


అద్దెకు ఇళ్లు కూడా దొరకవు



మా పంచాయతీ గోస్తనీనది పక్కన ఉంది. కూలిపనులు ఊరిలో లేకపోతే వ్యవసాయ పనులకు నది దాటుకుని వెళ్తాం. ఇల్లు లేదని ఊరొదిలి వెళ్తే పనులకు ఇబ్బంది అవుతుంది. పోనీ మా గ్రామంలో అద్దెకైనా ఉందాం అంటే.. ఇల్లు దొరకడం కష్టంగా ఉంది.

– చుక్క లక్ష్మి, బాధితురాలు

వరుసగా రెండుసార్లు నష్టపోయాం



హుద్‌హుద్ తుపానుకు ముందు ఇళ్లు ఎగిరిపోయాయి. డబ్బులు రాలేదు. దాని తరువాత నాలుగు నెలలకే ప్రమాదం జరిగి ఇళ్లు బూడిదయ్యాయి. ఈ రెండుసార్లు కూడా ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసింది.

– చుక్క మహలక్ష్మి, బాధితురాలు

విజేతలకు అభినందన

భీమునిపట్నం: పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరిన్ని విజయాలను సాధించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గ్లోరి దయాకుమారి ఆకాంక్షించారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జిల్లా స్థాయి బృంద, శాస్త్రీయ నృత్యాలు, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన కళాశాల విద్యార్థులను బుధవారం అభినందించారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం అలవడుతుందన్నారు. ఆరోగ్యకరమైన పోటీ అన్నివేళలా ఉన్నతికి సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి. హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్‌వోఎస్‌కు చిన్నారుల చేయూత

ఆనందపురం : భీమి లిలోని ఎస్ వోఎస్ (అనాథశ్రమం) సం స్థలో ఉన్న పిల్లలకు బుధవారం రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. వెల్లంకిలో ఉన్న పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ పొదుపు చేసిన రూ.12,000 ను విద్యార్థుల తరపున ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జి వెంకటేష్ నాయుడు, ఉత్తరాంధ్ర జోనల్ డీన్ వసంత, ఏజీఎం రమేష్‌నాయుడు, ప్రిన్సిపాల్ ధనంజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

6న వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం: వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన 9,10 తరగతులు, ఇంటర్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వామి వివేకానంద బాల్యం–విద్యాభ్యాసం అంశంపై ఈ పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కన్వీనర్ ఎస్.జోగారావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోటీలు జరుగుతాయని, విజేతలకు వివేకానందుడి జయంతి రోజైన 12న బహుమతులు అందిస్తామని చెప్పారు. ఆసక్తి గలవారు 9440279928 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

కొమ్మాది(రామాద్రి): వైజాగ్ నుంచి విజయనగరం వెళ్తున్న ఆటో బుధవారం భీమిలి బీచ్ రోడ్డు రామాద్రి సమీపంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. విజయనగరం భోగాపురం మండలం తిప్పలవలస గ్రామానికి చెందిన సిరసపల్లి నర్సింగ్, నరసింహ పనుల నిమిత్తం వైజాగ్ వెళ్లి వస్తున్నారు. భీమిలి రూరల్ మండలం రామాద్రి సమీపంలోకి వచ్చేసరికి వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నరసింహ కాలు విరిగి పోగా, నర్సింగ్ తీవ్ర గాయాల పాలయ్యాడు. వీరిని 108 లో కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



తీవ్ర గాయాలైన నర్సింగ్

ఆటో డ్రైవర్ అరెస్ట్

పీఎంపాలెం: నకిలీ డ్రైవింగ్ లైసెన్స్‌తో చలామణి అవుతున్న ఆటో డ్రైవర్‌ను పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలివి.. మంగళవారం రాత్రి కారుషెడ్ కూడలిలో ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.

మహిళపై దాడి చేసిన యువకులపై కేసు నమోదు

పీఎంపాలెం: మహిళపై దాడిచేసిన సంఘటనపై పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ శ్యామ్ సుందర్ తెలిపిన వివరాలివి. కొమ్మాది కె–1 కాలనీ గురజాడ నగర్‌కు చెందిన సీహెచ్. మణి గత నెల 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ముగ్గులు వేస్తుండగా అటువైపు బైకులపై దూసుకువచ్చిన ముగ్గురు యువకులు ఆ ముగ్గులను పాడుచేశారు. ఈ విషయమై ప్రశ్నించిన ఆమెపై ఆ ముగ్గురు యువకులు, మరికొంతమంది దాడి చేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పీఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు మరో క్రైమ్ ఎస్ఐ

పీఎంపాలెం: పీఎంపాలెం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్ఐగా డి. సూరిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ స్టేషన్‌లో ఇప్పటికే క్రైమ్ ఎస్ఐగా అప్పారావు పని చేస్తున్నారు. స్టేషన్ పరిధిలో క్రైమ్ రేటు అధికంగా ఉన్నందున రెండో క్రైమ్ ఎస్ఐగా సూరిబాబు నియమితులయ్యారు. ఈయన గతంలో దువ్వాడ ఏఎస్ఐగా పని చేసి, ఇటీవలే పదోన్నతి పొందారు.



సూరిబాబు

'మా సమస్యలు పట్టించుకునేవారే లేరు'

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అక్కరమానికి మొర పెట్టుకున్న కె.3 కాలనీవాసులు
- నాలుగోవార్డులో రచ్చబండ, పల్లెనిద్ర



కాలనీలో సత్యవతి ఇంట్లో పల్లె నిద్ర చేస్తున్న విజయనిర్మల తదితరులు

కొమ్మాది: 'తాగేందుకు గుక్కెడు నీరు దొరకడం లేదు.. మురుగునీటి పైపులు పగిలిపోవడంతో దుర్గంధం భరించలేకపోతున్నాం.. డ్రైనేజీలు నిండిపోయి దోమలతో రోగాలబారిన పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు' అంటూ జీవీఎంసీ నాలుగో వార్డు కె.ఆ కాలనీవాసులు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వకర్త అక్కరమాని విజయనిర్మలకు మొర పెట్టుకున్నారు. పార్టీ వార్డు అధ్యక్షుడు గాది రోశిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమంలో వారు తమ సమస్యలను విన్నవించారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై స్పందించిన విజయనిర్మల మాట్లాడుతూ అందరి సమస్యలు తెలుసుకునేందుకే వచ్చామన్నారు. సమస్యలన్నీ పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం బట్టు సత్యవతి ఇంట్లో పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి జెఎస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బొట్టా అప్పల రాజు, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి మధు, సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మండే మహేష్, సియాద్రి కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి నారాయణ



నారాయణకు నివాళులు అర్పిస్తున్న అఖిల పక్షాల నాయకులు

తగరపువలస: రైతుల సమస్యలపై పోరాటాలు చేసిన నాగోతి నారాయణకు భీమిలి ప్రాంత రైతులు ఎప్పటికీ రుణపడి ఉంటారని సీపీఐ సీనియర్ నాయకుడు తెడ్లాపు గున్నారావు అన్నారు. బాలాజీనగర్‌లో బుధవారం జరిగిన నారాయణ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. రైతులు, వ్యవసాయ కూలీల కోసం ఆస్తులు ధారబోసిన వ్యక్తిగా నారాయణ గురించి తెలిపారు. ఆయనకు నివాళులు అర్పించిన వారిలో సీపీఐ నగర కార్యదర్శి మరుపిల్ల పైడిరాజు, చిట్టివలస లేబర్ యూనియన్ అధ్యక్షుడు పడాల రమణ, వైఎస్సార్‌సీపీ భీమిలి మండల అధ్యక్షుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొప్పల రమేష్, ఇతర నాయకులు అల్లు బాబూరావు, రవ్వ నరసింగరావు, నాగోతు అప్పలరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VINAY KUMAR HANDA** (Old Name) wants to correct My New Name **VINAY HANDA** in all Documents. D/No. 49-54-8/3, Flat No.402, B.S.Layout, Visakhapatnam.



FOR SALE

■ అశోక్ లైలాండ్ 4921 ట్రైయిలర్లు 2008/2009 మోడల్స్ గల వాహనములు 40 పీట్ ట్రాలీలతో అమ్మకమునకు కలవు. సంప్ర।। ✆ 9705554979. [B-595833]



XEROX

■ న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666. [V- 5439]

BUSINESS OFFER



■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1530]

■ KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-2571223. [V- 9732]

■ SVR గోల్డ్ (రిజిస్టర్డ్) :- మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. ఫోన్ :- 92461 47017/ 81868 72238 [V- 5433]

■ బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■ బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-15092]

COMPUTER SERVICES



■ కేవలం 2 గంటల్లో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద 2nd Hand Laptop & Computer అమ్మబడును / కొనబడును. PH: 98663 21992. [V- 2014]

PEST CONTROL



■ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, నల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వ బడును. PH: 90100 01239, 90002 53382. [V- 617877]

AYURVEDIC



■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]





PLOT FOR SALE



■ 5 లక్షలకే ఇంటి స్థలం. **Vuda Aprvd 100** Acres Gated Community Layout LIG, MIG, HIG, House Plots Near Thagarapuvalasa Ph : 94937 07594 [V- 680438]

■ **No Brokers direct Contact on:** 70936 47691. E/F in front of Park 200 Sqyds. VUDA Approved gated Community, Kothavalasa. [V- 1514]

FLAT FOR SALE



■ **2 BHK 1025 sft 3rd Floor Flat.** Gitam College Main Road Yandada, Car Parking, Lift. For Sale Cont : 80999 20300. [V- 688813]

HOUSE FOR SALE



■ **Individual G+1 House in 267 sq.yds,** 2 Road Corner, West Gate, North Entrance, 2 BRTS Roads. 2 Cars Park @ Gopalapatnam, (Vuda) Balaji Gardens (1.80 cr) ✆ 98851 80930 [V- 5440]



■ సెక్యూరిటీ గార్డులు కావలెను. పీఎం పాలెం, మారికవలస, కొమ్మాది, గోపాలపట్నం, పెందుర్తి ప్రాంతాలలో పని చేయుటకు సంప్ర ।। 90590 17599, 88863 23969. [V- 688778]

■ మా సంస్థలో **Photoshop, Audio Video Editing &** Spoken English నేర్పించి ఉద్యోగాలు కల్పించబడును. Accomodation కలదు. Con : Visual Arts, MM Complex, Anakapalle. Ph : 95152 10969, 84650 65405. [V- 525300]

గోదావరి డెల్టాకు 15 టీఎంసీల నీరు సరఫరా



డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టాకు సరఫరా చేస్తున్న నీరు

సీలేరు: ఏపీజెన్‌కో సీలేరు విద్యుత్ కాంప్లెక్స్ డొంకరాయి జలాశయం నుంచి ఉభయ గోదావరి పంట భూములకు 15.6669 టీఎంసీల నీటిని పంపించామని ఏపీజెన్‌కో సీలేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీఎల్ రమేష్ అన్నారు. డిసెంబరు ఒకటి నుంచి ఇప్పటి వరకూ రోజుకు పవర్ జనరేషన్ ద్వారా 4,682 క్యూసెక్కులు, మెయిన్ డ్యాం ద్వారా 2,500 క్యూసెక్కులు నీరు విడుదల చేశామని వివరించారు. ఇటీవలే ఇరిగేషన్‌శాఖ అధికారులు జెన్‌కో ఉన్నతాధికారులను కోరిన మేరకు పది రోజుల నుంచి డొంకరాయి జలాశయం మెయిన్ డ్యాం ద్వారా నీరు విడుదల చేస్తున్నామని చెప్పారు. బలిమెల, డొంకరాయి జలాశయంలో ప్రస్తుతం 31.5 టీఎంసీల నీరు ఉందని, ప్రస్తుతం గోదావరి డెల్టాకు రోజువారీ ఇస్తున్న పద్ధతిలో ఎక్కువ, తక్కువ లేకుండా సమానంగా పంపిస్తే మార్చి 31 వరకూ ఈ నీరు సరిపోతుందన్నారు. నీటికి ఇబ్బంది లేకుండా జనవరి 5 నుంచి గోదావరి పంట భూములకు రోజుకో ఎకరా చొప్పున వంతుల వారీగా నీటిని వినియోగిస్తారని ఆయన వివరించారు.

రచయిత్రి సరస్వతికి ముట్నూరి కమలమ్మ స్మారక అవార్డు

చోడవరం టౌన్: పట్టణానికి చెందిన రచయిత్రి రాయవరపు సరస్వతికి ముట్నూరి కమలమ్మ స్మారక అవార్డు లభించింది. ఇటీవల హైదరాబాద్‌లో జి.వి.ఆర్. సాహితీ కిరణం, త్యాగరాయ గాన సభ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో సరస్వతికి అవార్డు లభించింది. అయిదుగురిని విజేతలుగా ఎంపిక చేయగా చిన్న కథల విభాగంలో సరస్వతి రాసిన 'ఇంటికన్నా గుడి పదిలం' అనే కథకు బహుమతి లభించింది.



అవార్డు అందుకుంటున్న సరస్వతి

■ మీ ప్రస్తుత ఉద్యోగానికి/చదువులకి ఎలాంటి ఆటంకం లేకుండా నిజాయితీగా ప్రముఖ కార్పొరేట్ కంపెనీతో పార్ట్‌టైం 15 వేలు+, ఫుల్‌టైం 30 వేలు+ ఆదాయం సంపాదిస్తూ మీ కలల్ని నిజం చేసుకొనే గొప్ప అవకాశం ఆఫీస్ అడ్రస్ & ఉచిత సెమినార్ కొరకు సంప్ర ।। 70958 17777. [V- 617879]

■ ఉద్యోగం లేదని చింతించకండి. **Animation,** డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్ వర్కింగ్, రిటైల్ సేల్స్‌ల్లో ఉచిత శిక్షణ, ఉచిత ఉపాధి కల్పించబడును. ✆ 90003 79933, 77028 77622. [V- 5444]

■ మా సంస్థ 22 సం।।లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా ప్రారంభించే మా బ్రాంచ్ ఆఫీస్‌లలో పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు 30 సం।।లోపు యువకులు కావలెను. అర్హత : 10th to డిగ్రీ(పాస్/ఫె). సాలరి+బస్‌పాస్+ఫ్రీరూం. 70935 59029. [V- 6163]

■ **Golden Opportunity Part Time** 15,000/- Full Time 25,000/- వరకు సంపాదించుకోవచ్చు. ✆ 83672 63905. [V- 599861]

■ S.C, S.T, B.C, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6162]

■ ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్‌గా స్త్రీ/పు కావలెను. No టార్గెట్. No ఫీల్డ్ వర్క్, ప్రతి ఒక్కరు అర్హులే. ఫుల్/పార్ట్ టైమ్. మంచి ప్యాకేజి కలదు. ✆ 93940 38914 [V- 1525]

■ **Medical Coding Med lines provides** Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 627]

■ డైరెక్ట్ జాయినింగ్ నూతనంగా ప్రారంభించిన కం।।లో టింలీడర్స్, ఇంచార్జిలు, సూపర్‌వైజర్లు, I.T.I హెల్పర్లు కావలెను.జీతం 10,000 పైన + OTఅదనం, +బోనస్ 2 వేలు రూం+మీల్స్ ఫ్రీ Q: 5th toడిగ్రీ ఆన్‌లైన్ సం।।7095654878. [C-699310]

■ రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం, Hydలలో పనిచేయుటకు సూ।।వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ।।వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ।।వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 + OTతో 18,000/- + బోనస్ 2 వేలు రూం+బో।।ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ।।వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ ప్రముఖ **H.P.L** సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 8,000 సంప్రదించండి : 89777 57873. [P- 926179]

■ గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ।।వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ।।వైజర్స్-52, ట్రాలి సూ।।వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ।।వై, జూ।।అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/- వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్ర: 99488 50862, 99488 50896 [G-628]

■ ప్రముఖ ఇన్సూరెన్స్, టెలికం కంపెనీలో రైటింగ్ వర్క్ (రైటర్స్‌గా) చేయుటకు స్త్రీ/పు కావలెను. మీ ఏరియాలోనే అవకాశం. Q: 10th. 10 ఖాళీలు మాత్రమే కలవు. జీతం: 8 వేలు. Ph: 8297810970, www.homejob999.com [A-302]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆదిలక్ష్మి ఇంట అదృష్టలక్ష్మి

- సెల్‌పాయింట్‌లో షాపింగ్ తెచ్చిన అదృష్టం
- 11వ డ్రాలో రూ.లక్ష విజేత

పెదవాల్తేరు(విశాఖపట్నం): 'సాక్షి' మీడియా గ్రూపు సమర్పణలో జరుగుతున్న 'సాక్షి' ఏడో పండుగ సంబరాలలో భాగంగా 11వ డ్రా కార్యక్రమం సీతమ్మధారలో గల సెల్‌పాయింట్ షోరూంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నాటి రూ.లక్ష విజేత టి.జగదీశ్వరరావు లక్కీ డ్రా తీశారు. సెల్ పాయింట్ షోరూంలో షాపింగ్ చేసిన ఆదిలక్ష్మి (కూపన్‌నెంబర్–058034) రూ.లక్ష విజేతగా నిలిచారు. అనంతరం సెల్‌పాయింట్ సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్లు వెంకటేశ్వరరావు, గోవింద్, వినియోగదారులు ఆరు కన్సొలేషన్ బహుమతులకు డ్రా తీశారు. ఈ కార్యక్రమంలో 'సాక్షి' దినపత్రిక రీజనల్ మేనేజర్ (యాడ్స్) సి.అరుణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే

1. అనూష–గోరీ సన్స్
2. వి.రవీంద్రప్రసాద్–లక్కీ షాపింగ్ మాల్
3. సీహెచ్.తరుణ్‌శ్రీ–లక్కీ షాపింగ్‌మాల్
4. వి.వరలక్ష్మి–వీజేకే షాపింగ్ మాల్
5. పద్మ–సెల్ పాయింట్
6. పి.సత్యవతి–లక్కీ షాపింగ్ మాల్



లక్కీడ్రా తీసిన రూ.లక్ష విజేత జగదీశ్వరరావు

నేటి డ్రా

'సాక్షి' పండగ సంబరాల లో భాగంగా గురువారం సాయంత్రం ఐదున్నరకు డాబాగార్డెన్స్‌లో గల లక్కీ షాపింగ్‌మాల్‌లో లక్కీ డ్రా జరుగుతుంది. ఈ సందర్భంగా రూ.లక్ష విజేతతో పాటుగా, ఆరు కన్సొలేషన్ బహుమతులకు లక్కీ డ్రా తీస్తారు.

వినియోగదారులకు పండుగే



ఏటా సంక్రాంతికి ముందుగా 'సాక్షి' పండగ సంబరాలు జరుగుతున్నాయి. ప్రతి పండుగకూ 'సాక్షి' సంబరాలు నిర్వహిస్తే బాగుంటుంది. షాపింగ్ చేసే వినియోగదారులకు రోజూ రూ.లక్షతో పాటుగా, ఆరుగురికి కన్సొలేషన్ బహుమతులు అందజేయడం బాగుంది. ఏటా 'సాక్షి' పండగ సంబరాలలో సెల్‌పాయింట్ భాగస్వామిగా వున్నందుకు సంతోషంగా వుంది.

– వెంకటేశ్వరరావు, ఏరియా సేల్స్ మేనేజర్, సెల్ పాయింట్, విశాఖపట్నం.

ఊహించని బహుమతి



'సాక్షి' సిబ్బంది ఫోన్ చేసి రూ.లక్ష విజేతనని చెప్పినా నమ్మశక్యం కాలేదు. నేను విప్రో లో ఉద్యోగం చేస్తున్నాను. వైభవ్ జ్యువెలర్స్‌లో షాపింగ్ చేశాను. లక్కీడ్రాలో బహుమతి రావడం ఇదే తొలిసారి. బహుమతి రావడంతో చాలా హ్యాపీగా ఉంది.

– టి.జగదీశ్వరరావు, ఎండాడ

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

తోడికోడలే కారణమని పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు



మడక శ్వేత మృతదేహం

పరవాడ(పెందుర్తి): కన్నూరు శివారు మడకపాలెం గ్రామానికి చెందిన ఓ వివాహిత బుధవారం ఉదయం ఫ్యా నుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కన్నూరు గ్రామ సర్పంచ్ మడక రాజునాయుడు తమ్ముడి భార్య. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కన్నూరు శివారు మడకపాలెం గ్రామానికి చెందిన మడక శ్వేత(34), ఇద్దరు పిల్లలతో గ్రామంలో నివసిస్తోంది. భర్త వెంకటరమణ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ పంజాబ్‌లోని ఛండీఘడ్‌లో ఉంటున్నాడు. శ్వేత తన పిల్లలిద్దరినీ చదివించుకుంటూ అత్తవారింట ఉంటుంది. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో తన గదిలోకి వెళ్లిన శ్వేత బయటకు రాకపోవడంతో అత్తమామలు ఇంటి తలుపులు కొట్టారు. తలుపులు గడియ వేసి ఉండడంతో అనుమానం వచ్చి కిటికీలోంచి లోపలికి చూడగా శ్వేత ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. వెంటనే ఇంటి తలుపులు పగులగొట్టి శ్వేతను కిందకు దించినా ఫలితం లేకపోయింది. అప్పటికే ఆమె మృతి చెందింది. ఉరి వేసు కున్న సమయంలో పిల్లలు తరుణ్, దీపక్‌లు స్కూలుకు వెళ్లిపోయారు. అత్త మామలు పక్క గదిలో ఉండడం వల్ల ఈ ఘాయిత్యాన్ని వారు గమనించలేదు.

వేధింపులపై ఫిర్యాదు

శ్వేత తల్లిదండ్రులు బుధవారం సాయంత్రం మడకపాలెం చేరుకొని తమ కుమార్తె ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పరవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తోటి కోడలు మడక నాగరత్నం వేధింపుల వల్లే తమ కుమార్తె శ్వేత ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. కొంత కాలంగా తమ కుమార్తెను తోటి కోడలు వేధిస్తోందని, ఇటీవల శ్వేతను నాగరత్నం కొట్టడంతో పంచాయతీ పెట్టామని... ఇకపై అటువంటి పొరపాటు జరగదని శ్వేత బావ హామీ ఇచ్చారన్నారు. బుధవారం ఉదయం తోటి కోడలితో మళ్లీ తలెత్తిన వివాదం వల్ల మనస్తాపం చెంది తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో శ్వేత తల్లిదండ్రులు పేర్కొన్నారు. అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేసినట్టు పరవాడ ఎస్‌ఐ జి.వెంకటరావు తెలిపారు.

సినిమా చూపించారు!

- నడిరోడ్డుపై షూటింగ్‌తో జనానికి ఇబ్బందులు
- బీఆర్‌టీఎస్ రోడ్డు ఆక్రమించి రోజంతా చిత్రీకరణ
- రాకపోకలకు తీవ్ర అంతరాయం
- నిర్వాహకులతో వాహన చోదకుల వాగ్వాదం
- అనుమతులెలా ఇచ్చారంటున్న ప్రజలు



బీఆర్‌టీఎస్ రోడ్డు ఆక్రమించి జరుగుతున్న షూటింగ్

ఆరిలోవ(విశాఖ తూర్పు): బీఆర్‌టీఎస్ రోడ్డులో బుధవారం జరిగిన ఓ సినిమా (పేరు పెట్టలేదు. అందరూ కొత్త నటులే) షూటింగ్‌తో వాహన చోదకులు నానా అవస్థలు పడ్డారు. ముడసర్లోవ రిజర్వాయరు ఆనుకొని రామకృష్ణాపురం కూడలి వద్ద రోడ్డుపై షూటింగ్ జరిపారు. ఇందుకోసం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు లైన్లు తమ ఆధీనంలో పెట్టుకున్నారు. దీంతో ఈ రోడ్డుపై అటు సింహాచలం, గోపాలపట్నం, పెందుర్తి వైపు వెళ్లేవారు, ఇటు హనుమంతవాకకు, నగరానికి వచ్చేవారు చాలా ఇబ్బంది పడ్డారు. షూటింగ్ కోసం ఇక్కడ గుమిగూడిన జనం నుంచి తప్పించడానికి అవస్థలు పడ్డారు. ఈ రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం కూడళ్లు ప్రమాదాలకు చిరునామాగా ఉన్నాయి. ఓ పక్క ఇలాంటి పరిస్థితి ఉంటే మరో పక్క సినిమా షూటింగులకు జీవీఎంసీ అనుమతి ఎలా ఇస్తోందో అర్థం కావడం లేదని వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మీద షూటింగ్ ఏమిటని కొందరు వాహనచోదకులు షూటింగ్ నిర్వాహకులను అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తించారు. జీవీఎంసీ నుంచి అనుమతి తెచ్చు కొన్నామని, వేరే లైన్లలో వెళ్లాలని పరుషంగా జవాబిచ్చారు. దాంతో వీరి తీరుపై కొందరు ఆరిలోవ పోలీసులకు మౌఖికంగా ఫిర్యాదు చేశారు. ముడసర్లోవ రిజర్వాయరు వెనుక కొత్త రోడ్లు విశాలమైనవని, వాటిని వదిలేసి బీఆర్‌టీఎస్‌లో షూటింగ్‌లకు ఎలా అనుమతి ఇస్తారని జనం అంటున్నారు.



చేజింగ్‌కు సిద్ధం.. సినిమాలో ఇదో దృశ్యం

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా వరకు పొడిగింపు



తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): కామాఖ్య–బెంగళూరు మధ్య నడుస్తున్న హమ్‌సఫర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను అగర్తలాకు పొడిగించారు. ఈ రైలును జనవరి 5న అగర్తలాలో లాంఛనంగా ప్రారంభిస్తున్నట్టు ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ జి.సునీల్‌కుమార్ తెలిపారు. ఇది 7న ఆదివారం ఉదయం పది గంటలకు విశాఖపట్నం చేరుకుని ఇక్కడ నుండి 10.20 గంటలకు బయలుదేరి మర్నాడు ఉదయం 5.15 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలిపారు. ఆయన సమాచారం ప్రకారం ఇది రెగ్యులర్ రైలుగా అగర్తలా– కామాఖ్య– బెంగళూరు మధ్య నడుస్తుంది. ప్రతీ మంగళవారం ఉదయం 5 గంటలకు అగర్తలాలో బయలుదేరి గురువారం వేకువన 2.10 గంటలకు విశాఖపట్నం చేరుకుని ఇక్కడ నుండి 2.20 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 9.15 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు కంటోన్మెంట్‌లో ప్రతి శుక్రవారం ఉదయం 10.15 గంటలకు బయలుదేరి శనివారం ఉదయం 5.10 గంటలకు విశాఖ చేరుతుంది. ఇక్కడ నుండి ఐదున్నరకు బయలుదేరి ఆదివారం మధ్యాహ్నం ఒకటిన్నరకు కామాఖ్య చేరుతుంది. సోమవారం వేకువన 3.45 గంటలకు అగర్తలా చేరుకుంటుంది.

సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

- విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు
- రద్దీని తట్టుకునేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ ప్రయాణికుల కోసం ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు ప్రాంతీయ రీజనల్ మేనేజర్ జి.సుధేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉండే నేపథ్యంలో సుదూర ప్రాంతాలకు వెళ్లే రెగ్యులర్ బస్సులకు ముందస్తు రిజర్వేషన్ దాదాపుగా పూర్తి కావస్తోందని, దాంతో మిగిలిన వారి అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు చెప్పారు. నగరం నుంచి శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, సోంపేట, పాలకొండ, పార్వతీపురం, పలాస తదితర ప్రాంతాలకు 100 అదనపు బస్సులు తిప్పేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. 4, 5 తేదీల్లో హైదరాబాద్ (బీహెచ్‌ఇఎల్) నుంచి విశాఖపట్నంకు 2 సూపర్ లగ్జరీ బస్సులు, 7, 8 తేదీల్లో 2 సూపర్ లగ్జరీ, 2 అన్ డీలక్స్ బస్సులు, 8, 9 తేదీల్లో ఒక గరుడ, 4 సూపర్ లగ్జరీలు, 5 అన్ డీలక్స్ బస్సులు, 9, 10 తేదీల్లో ఒక గరుడ, 5 సూపర్ లగ్జరీ సర్వీసులు, 4 అన్‌డీలక్స్ బస్సులు, 10, 11 తేదీల్లో ఒక గరుడ, 5 సూపర్ లగ్జరీలు, 7 అన్‌డీలక్స్ బస్సులు నడవనున్నాయని తెలిపారు. 10, 11 తేదీల్లో బెంగళూరు నుంచి , చెన్నై నుంచి ఒక్కో సూపర్ లగ్జరీ రానున్నాయని, 11, 12 తేదీల్లో హైదరాబాద్ (బీహెచ్‌ఇఎల్) నుంచి విశాఖకు 2 గరుడ, 6 సూపర్ లగ్జరీలు, 20 అన్ డీలక్స్ బస్సులు, బెంగుళూర్– విశాఖపట్నంకు, చెన్నై–విశాఖపట్నంకు ఒక్కో సూపర్ లగ్జరీ, 12, 13 తేదీల్లో హైదరాబాద్ నుంచి విశాఖకు 2 అన్‌డీలక్స్ బస్సులు తిరగనున్నాయని పేర్కొన్నారు.

తిరుగు ప్రయాణానికీ ఏర్పాట్లు

సంక్రాంతి తర్వాత తిరుగు ప్రయాణంలో ఈ నెల 14న.. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు 5 సర్వీసులు, విశాఖపట్నం నుంచి విజయవాడకు 3, విశాఖపట్నం నుంచి అమలాపురానికి ఒకటి, విశాఖపట్నం నుంచి నరసాపురానికి ఒకటి, విశాఖపట్నం నుంచి భీమవరానికి ఒకటి బస్సులు ఉంటాయి. 15న విశాఖపట్నం నుంచి బెంగళూరుకు ఒకటి, విశాఖపట్నం నుంచి చెన్నైకి ఒకటి, విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు 5, విజయవాడకు 3, అమలాపురం, నరసాపురం, భీమవరాలకు చెరి ఒక్కో సర్వీసు నడుస్తాయి. 16న బెంగుళూరుకు ఒకటి, చెన్నైకి ఒకటి, హైదరాబాద్‌కు 10, విజయవాడకు 3, అమలాపురం, నరసాపురం, భీమవరాలకు ఒక్కో సర్వీస్ ఉంటాయి. 17న బెంగుళూరుకు, చెన్నైకి ఒక్కో సర్వీస్, హైదరాబాద్‌కు 10, విజయవాడకు 3, అమలాపురం, నరసాపురం, భీమవరంకు ఒక్కో సర్వీస్ ఉంటాయి. 18న హైదరాబాద్‌కు 10, విజయవాడకు 3, అమలాపురం, నరసాపురం, భీమవరానికి చెరి ఒక్కో సర్వీస్ ఉంటాయి. 19న హైదరాబాద్‌కు 10, విజయవాడకు 5, అమలాపురానికి 2, నరసాపురం, భీమవరాలకు ఒక్కో సర్వీస్ నడుస్తాయి. 20న హైదరాబాద్‌కు 10, విజయవాడకు 5, అమలాపురానికి 2, నరసాపురం, భీమవరాలకు ఒక్కో సర్వీస్ వెళ్తాయి. 21న బెంగుళూరుకు ఒకటి, చెన్నైకి ఒకటి, హైదరాబాద్‌కు 25, విజయవాడకు 10, అమలాపురానికి 3, నరసాపురం, భీమవరాలకు ఒక్కో సర్వీస్ నడుస్తాయి.

చితికిపోయాం భయ్యా



‘భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా’ అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.

– సాక్షి, చిత్తూరు

‘ఆయుష్షు’ పోయండి



‘సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లగా జీతాలు కూడా ఇవ్వలేదు’ అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ‘గ’నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్వకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర



మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో...

ాంగిస్తా!



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



మెరిసిన సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

పాస్‌పోర్ట్.. ఇంకా సులువు

- గతేడాది 3.49 లక్షల పాస్‌పోర్ట్‌ల మంజూరు
- స్లాట్ బుకింగ్ తప్పనిసరి
- త్వరలో ఏడు జిల్లాల పోస్టాఫీసుల్లో సేవలు
- పాస్ట్‌పోర్ట్ ప్రాంతీయ అధికారి చౌదరి వెల్లడి



మద్రిపాలెం(విశాఖ పశ్చిమ): అన్ని వర్గాల ప్రజలు పాస్‌పోర్ట్ సేవలను సులభంగా పొందేలా ప్రభుత్వం విస్తృత అవకాశాలు కల్పించిందని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం అధికారి (పీవో) ఎస్.ఎల్.పి.చౌదరి తెలిపారు. పాస్‌పోర్ట్ సేవలను ప్రజలు సకాలంలో పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఒకటి లేదా రెండు రోజుల వ్యవధిలో స్లాట్ బుకింగ్ అందుబాటులో ఉంటోందన్నారు. ఎనిమిదేళ్ల లోపు బాలలు, 60 ఏళ్లకు పైబడిన వృద్ధులకు 10 శాతం ఫీజులో రాయితీని ప్రభుత్వం ప్రకటించిన విషయం ప్రస్తావించారు. పాస్‌పోర్ట్ సేవలకు సంబంధించి గత ఏడాది ప్రగతి, భవిష్యత్ ప్రణాళికను 'సాక్షి'కి వివరించారు.

2017లో కార్యాలయ పరిధిలో 3,49,576 పాస్‌పోర్ట్‌లు మంజూరు చేశామన్నారు. 19,538 పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. సాధారణ పాస్‌పోర్ట్ మంజూరు సగటున 10 నుంచి 15 రోజుల వ్యవధిగా ఉందని, తత్కాల్ పాస్‌పోర్ట్ సేవలు ఒకటి నుంచి మూడు రోజుల్లో అందుతున్నాయని చెప్పారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్ట్'లో భాగంగా ప్రజలకు సేవలు సులువుగా అందుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా 'బి' కేటగిరీ పాస్‌పోర్ట్ కార్యాలయాల్లో ఉత్తమ సేవలు అందించడంలో విశాఖపట్నం మూడో స్థానంలో నిలిచిందన్నారు. పాస్‌పోర్ట్ విచారణలో రాష్ట్ర పోలీస్ శాఖ ప్రశంసలు అందుకుందన్నారు.

విస్తృతంగా పాస్‌పోర్ట్ సేవలు

విశాఖపట్నం ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల ప్రజలకు పాస్‌పోర్ట్ సేవలు విస్తృతం చేసినట్టు పీవో తెలిపారు. హైదరాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయం పరిధిలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు గతేడాది ఏప్రిల్ నుంచి విశాఖపట్నం కార్యాలయంతో అనుసంధానం చేసిన విషయం గుర్తుచేశారు. ఆయా జిల్లాల హెడ్ పోస్టాఫీసుల్లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు వినియోగంలో ఉన్నాయన్నారు. నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల్లో ప్రతీ రోజు దాదాపు 100 పాస్‌పోర్ట్ దరఖాస్తులు పరిశీలనకు వస్తున్నాయని వివరించారు. త్వరలో శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, ప్రకాశం, అనంతపురం జిల్లాల హెడ్ పోస్టాఫీసుల్లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

'వాక్ ఇన్' విధానం నిలిపివేశాం

పాస్‌పోర్ట్ మంజూరు కోసం ప్రతీ దరఖాస్తుదారుడు ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని పీవో స్పష్టం చేశారు. గతంలో మైనర్లు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు స్లాట్ బుకింగ్‌తో సంబంధం లేకుండా 'వాక్ ఇన్' విధానంలో నేరుగా సేవలు ఉండేవన్నారు. ఈ విధానం దుర్వినియోగం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించి నిలిపివేసినట్టు చెప్పారు. స్లాట్ బుకింగ్ లేకుండా సేవలు అందించమని స్పష్టం చేశారు.



విద్యా సంస్థల్లో పాస్‌పోర్ట్ సేవలు

కళాశాలల్లో పాస్‌పోర్ట్ సేవలు నేరుగా అందించడంలో మంచి ఫలితాలు సాధించామని పీవో సంతోషం వ్యక్తం చేశారు. ఆయా కళాశాలల్లో 8,500 విద్యార్థులకు, జిల్లాలో 400 మంది మీడియా ప్రతినిధులకు పాస్‌పోర్ట్ అందచేసినట్టు తెలిపారు. గీతం విశ్వవిద్యాలయం, రఘు ఇంజినీరింగ్ కళాశాలలో విజిలెన్స్ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామన్నారు. విద్యాలయాలు కోరితే పాస్‌పోర్ట్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ఎలగెలగా.!



ఐదున్నరడుగుల అరటిగెల (ఇన్‌సెట్) మాజీ సైనికుడు నాగేశ్వరరావు

గాజువాక: ఈ అరటి గెలను చూశారా. ఏకంగా ఐదున్నరడుగుల పొడవుతో విరగ్గాసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇంచుమించుగా 48 పెడలతో భారీ గెల వేసిన తన అరటిచెట్టును చూసి ఆ యజమాని సైతం మురిసిపోతున్నాడు. వుడా డబుల్ రోడ్‌లోని వేంకటేశ్వర ఆలయం ఎదురుగా.. విద్యుత్ సబ్ స్టేషన్ వెనుక భాగంలో నివాసముంటున్న మాజీ సైనికుడు ఉరుకూటి నాగేశ్వరరావు తన ఖాళీ స్థలంలో ఐదు నెలల కిందట అరటి మొక్కలను నాటారు. ప్రస్తుతం అవి కాపు కాస్తున్నాయి. అందులో ఒక అరటి చెట్టు మాత్రం భారీ గెల వేసి ఇలా ముచ్చటగొల్పుతోంది.

నృత్యభారతి మౌనిక



నృత్యభారతి అవార్డును అందుకుంటున్న మౌనిక

మురళీనగర్(విశాఖ ఉత్తర): పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని మురళీనగర్ బాలిక వి.మౌనిక నిరూపించింది. కేవలం ఎనిమిదేళ్లలో వివిధ నృత్య రీతుల్లో శిక్షణ పొంది తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపించుకుంది. మురళీనగర్ టీఎస్ కళాసమితి నృత్య శిక్షకురాలు కల్యాణ భవ్య వద్ద శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య సంగీత నృత్యాల్లో ఆమె శిక్షణ పొందింది. ప్రస్తుతం ఇంటర్మీడియెట్ సెకండియర్ చదువుతున్న ఆమె ఇటీవల నేపాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నృత్యోత్సవాల్లో గుజరాతీ జానపద నృత్యాన్ని ప్రదర్శించింది. 240 మంది ఈ ఉత్సవంలో పాల్గొనగా.. ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. నృత్యభారతి అవార్డు కైవసం చేసుకుని విశాఖకు పేరు తీసుకువచ్చింది. ముకుంద సినిమాలో గోపికమ్మా పాటలో నర్తించిన ఆమె.. ఇప్పటి వరకు 600 ప్రదర్శనలు ఇచ్చింది. గతంలో విజయవాడ మువ్వగోపాల ఆర్ట్స్ నుంచి కళాసారథి అవార్డును ఆమె స్వీకరించింది. ఈ సందర్భంగా మురళీనగర్ వాకర్స్ పార్కులో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌనికను వాకర్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. పార్కు ప్రతినిధులు త్రిపుర సుందరరావు, వైశాఖి పార్కు ప్రతినిధి ఎస్.వరప్రసాద్, కృష్ణారావు, విశాఖ ఆర్ట్ అండ్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షుడు రమణారావు పాల్గొన్నారు.

సింహాచలం ఈవో బదిలీ వార్తలపై సర్వత్రా చర్చ

సింహాచలం(పెందుర్తి): విజయవాడ కనక దుర్గ ఆలయ ఈవో సూర్యకుమారిని బదిలీ చేసి.. ఆమె స్థానంలో సింహాచలం ఈవో కె.రామచంద్రమోహన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్టు వచ్చిన వార్తలతో దేవస్థానంలో సర్వత్రా చర్చ జరిగింది. దేవస్థానం ఉద్యోగులు, వైదికులు, సిబ్బంది ఈ విషయంపై చర్చించుకున్నారు. ఒకానొక దశలో ఇక్కడ ఈవోను పూర్తిస్థాయిలో కనక దుర్గ ఆలయానికి బదిలీ చేశారనే వదంతులు కూడా వినిపించాయి. దీనిపై 'సాక్షి' ప్రతినిధి ఈవోను సంప్రదించగా ప్రభుత్వం నుంచి తనకు ఎటువంటి ఉత్తర్వులు రాలేదని స్పష్టం చేశారు.

క్యాన్సర్ బాధిత విద్యార్థికి సాయం

- స్పందించిన ఉపాధ్యాయ బృందం



విద్యార్థి కిరణ్‌ను పరామర్శిస్తున్న ఉపాధ్యాయులు

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): కె.కోటపాడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దాతృత్వం చూపారు. మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తమ విద్యార్థి నాగిరెడ్డి కిరణ్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. విజయనగరం జిల్లా ఎల్.కోట మండలంలోని చందులూరుకు చెందిన కిరణ్ ప్రస్తుతం విశాఖ జిల్లా కె.కోటపాడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల విద్యార్థికి బోను క్యాన్సర్ ఉన్నట్లు తెలియడంతో తల్లిదండ్రులు ఎంవీపీకాలనీలోని మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ నేపథ్యంలో విద్యార్థి పేదరికాన్ని గుర్తించి పాఠశాల ఉపాధ్యాయులంతా కలసి అతనికి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. బుధవారం విద్యార్థిని పరామర్శించేందుకు వచ్చిన ఉపాధ్యాయుల బృందం.. అతని తల్లిదండ్రులకు రూ.20వేలు అందించింది. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి తాతామ్ నాయుడు, తల్లి కోటమ్మ ఆర్థిక సాయం చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. తాము నిరుపేదలమని, తమ కుమారుడి వైద్యం కోసం దాతలు సహకరించాలని కోరారు. విద్యార్థిని పరామర్శించిన వారిలో ఉపాధ్యాయులు ఎం.జ్యోతి, ఎన్.మంగ, రామకుమారి, మాణిక్యాంభ ఉన్నారు.

ఈ-గ్రంథాల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్

మధురవాడ(భీవిఎలి): కొమ్మాదిలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పలు పాఠశాలల గ్రంథాలయాధికారులకు రెండు రోజుల శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. విశాఖ జిల్లా కో–ఆర్డినేటర్ ఆర్‌డీవీ చంద్రశేఖర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఈ–గ్రంథాలయం నిర్వహణ' అనే అంశంపై జవహర్ నవోదయకు చెందిన రిసోర్స్‌పర్సన్ కృష్ణారెడ్డి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పిన్సిపాల్ ఎస్.రూపావతి, క్యాంప్ కో–ఆర్డినేటర్ ఎన్‌వీఎస్ భ్రమరాంభ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయాలి

- విశాఖ జోన్–3 డీఈ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా



మధురవాడలోని విశాఖ జోన్-3 డీఈ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

మధురవాడ: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల హక్కులు రక్షణకు, కార్మిక చట్టాల అమలుకు అడ్డంకిగా ఉన్న మూడో పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని కార్మికులు నినదించారు. హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా విద్యుత్ కార్మికుల రాష్ట్ర ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు మధురవాడలోని విశాఖ జోన్–3 డీఈ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం 'భోజన విరామ ధర్నా' నిర్వహించారు. అనంతరం డీఈ రామమూర్తికి వారి డిమాండ్స్ పై వినతి పత్రం ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ జేఏసీ వైస్ చైర్మన్లు కె. జగదీష్, జి. సంతోష్‌కుమార్, ఎం. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులను తెలంగాణాలో వలే రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం, తగరపువలస, ఆరిలోవ, సాగర్‌నగర్, పెందుర్తి, సింహాచలం తదితర ప్రాంతాల ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్రానికి ప్రత్యేక హోదా తాకట్టు

నర్సీపట్నం: ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా దొరికిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టుపెట్టారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు సాగించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన సీపీఐ పట్టణశాఖ రెండవ మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో మతోన్మాదశక్తులు చెలరేగిపోతున్నాయన్నారు. దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

గురువుల చేతిలోనే విద్యార్థుల భవిత


ఉత్తమ ఉపాధ్యాయిని ఉమాదేవిని సత్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

- దిశానిర్దేశం చేయాల్సింది వారే
- మంత్రి గంటా శ్రీనివాసరావు
- ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయినులకు సత్కారం

పెదవాల్తేరు(విశాఖతూర్పు): విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించేది ఉపాధ్యాయులదేనని రాష్ట విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఆయన ఏయూ స్నాతకోత్సవ మందిరంలో బుధవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని గత ఏడాది నుంచి ఈ దినోత్సవంగా పాటిస్తున్నామని గుర్తు చేశారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని కోరారు. శాసన మండలి సభ్యుడు గాదె శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ విద్యారంగంలో మంత్రి గంటా విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర పథక సంచాలకుడు జి.శ్రీనివాస్, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, జెడ్పీ చైర్‌పర్సన్ లాలం భవాని, జేసీ జె.సృజన, జేసీ–2 సిరి, ఏయూ రెక్టార్ కె.గాయత్రిదేవి, లేడీ ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ అధ్యక్షురాలు రమాదేవి, విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, జయప్రద తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఏఎస్పీ మధుసూదన్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ టి.సరోజ, ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు, ఈసీ సభ్యుడు శోభనాధ్, అధికసంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

86 మందికి సత్కారాలు

రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 86 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులను మంత్రి గంటా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి రూ.10వేల నగదు, ట్యాబ్, సర్టిఫికెట్ అందించి శాలువలతో సత్కరించారు.

సత్కారం పొందిన వారిలో కస్తూర్బా గాంధీ బాలికావిద్యాలయాల నుంచి 13 మంది, ప్రధానోపాధ్యాయులు ఆరుగురు, సీనియర్ అసిస్టెంట్లు 12 మంది, ఎస్‌జీటీలు 13 మంది, ఐఈఆర్‌టీలు 13 మంది ఉపాధ్యాయినులు ఉన్నారు.

ఆకట్టుకున్న స్టాళ్లు

ఏయూ స్నాతకోత్సవ సమావేశ మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రత్యే క అవసరాలు గల పిల్లలకు విద్య బోధించే పరికరాలను అందరూ ఆసక్తిగా పరిశీలించారు. విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ స్టాళ్లు ఏర్పాటు చేసింది. మంత్రి, అధికారులు స్టాళ్లను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

'గంటా' లేటు.. చిన్నారులకు ఎండపోటు


ఎండలో నిరీక్షిస్తున్న విద్యార్థులు

- మంత్రి కోసం ఎండలో 4 గంటల పడిగాపులు
- విద్యాశాఖ తీరుపై విమర్శల వెల్లువ

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): మంత్రి గంటా ఏ కార్యక్రమానికైనా గంట లేటుగా వస్తారని అందరూ జోకులు వేసుకుంటారు. కానీ ఆ లేటు కాస్తా మరో గంట పెరగడం.. విద్యార్థులను రెండు గంటల ముందే స్వాగతవేదిక వద్దకు తీసుకురావడంతో ఆ నిరీక్షణ నాలుగు గంటలైంది. ఇదీ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం రోజు ఏయూ కాన్వొకేషన్ హాలు ఆవరణలో మంత్రిగారిని స్వాగతించేందుకు వచ్చిన విద్యార్థుల అవస్థ.

10 గంటలకు రావాల్సి ఉన్నా..

వాస్తవానికి ఈ కార్యక్రమంలో మంత్రి ఉదయం 10 గంటలకు పాల్గొంటారని మీడియాకు పంపిన ఆహ్వానపత్రంలో పేర్కొన్నారు. మంత్రిగారు మాత్రం తీరుబాటుగా మధ్యాహ్నం 12 గంటలకు హాలులోకి ప్రవేశించారు. దీంతో ఉదయం 8గంటలకే వేదిక హాలు వద్దకు వచ్చిన ఏయూ ఉన్నత పాఠశాల, వసంతబాల, శ్రీశారద తదితర పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఆవరణలో అప్పటి వరకు నిరీక్షించడం కనిపించింది. నాలుగు గంటల పాటు విద్యార్థులను ఏకధాటిగా ఎండలో కూర్చోపెట్టడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసినా.. అంత సమయం ఎండలో ఉంచుతారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నగరాభివృద్ధికి సీఎంఆర్ సహకారం అభినందనీయం

- జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్
- స్వచ్ఛభారత్‌కు రూ.15లక్షల సామగ్రి అందజేసిన మావూరి

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): విశాఖ నగరాభివృద్ధికి సీఎంఆర్ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా దాదాపు 15 లక్షల రూపాయలు విలువ చేసే సామగ్రిని కమిషనర్ సమక్షంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ జీవీఎంసీ అధికారులకు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌కు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. 2014 ఆక్టోబర్ 2న ప్రారంభమైన స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు స్వచ్ఛభారత్ కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మావూరి వెంకటరమణ లక్ష అరవై వేలు విలువ చేసే రెండు యంత్రాలతో పాటు 320 కమ్యూనిటీ టాయిలెట్స్ ప్లకార్డులను జీవీఎంసీకి అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి హేమంత్‌కుమార్, వైద్యాధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్ సమక్షంలో యంత్రాలను జీవీఎంసీ అధికారులకు అందజేస్తున్న మావూరి వెంకటరమణ

అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పినిపె వెంకట రామకృష్ణ, ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్‌కుమార్ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి పలువురు న్యాయవాదులు, బహుజన నాయకులు, సంఘసేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దళిత, గిరిజనుల హక్కులు, రక్షణ కోసం అంబేడ్కర్ ఆలోచన ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మేధావి వర్గమైన న్యాయవాదులు, విద్యావంతులు, బహుజనులు అంబేడ్కర్ ఆలోచనా విధానంలో పయనిస్తూ, భారతదేశాన్ని అంబేడ్కర్ కలలుగన్న సంక్షేమ, శ్రేయో రాజ్యంగా మలచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బహుజనులు, న్యాయవాదుల ద్వారా అనేక సేవలు పొందవచ్చని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు వి.లక్ష్మన్న, ఎం.సుబ్బయ్య, భీమన్న, వి.చిన్నారావు, టి.లక్ష్మణరావు, జి.మన్ను, శశికళ, కదిరి రాము, పాకా సత్యనారాయణ, టి.బోసు, హేమా మాలిని, వై.ఈశ్వరరావు, మహేశ్వరరావు, నాగకుమారి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి సీపీఎం మహాసభలు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): సీపీఎం విశాఖ జిల్లా 22వ మహాసభలు ఈ నెల 6 నుంచి మూడు రోజుల పాటు అచ్యుతాపురంలో నిర్వహించనున్నట్టు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, వీవీ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బి.ప్రభావతి తెలిపారు. నగరంలోని ఎల్లమ్మతోటలో గల సీపీఎం కార్యాలయంలో బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక నిర్ణయాలు చేసిన ప్రతి సందర్భంలో పార్లమెంట్‌లోనూ, బయట సీపీఎం పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నా రు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు జిల్లా వ్యా ప్తం గా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.

స్త్రీవిద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తైనాల విజయకుమార్ తదితరులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): స్త్రీ విద్యావ్యాప్తికి, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్ కొనియాడారు. భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయి జయంతిని వైఎస్సార్‌సీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తైనాల మాట్లాడుతూ సమాజంలో మహిళలపై వివక్షను రూపుమాపేందుకు విశేషంగా కృషి చేశారన్నారు. ఆడపిల్లల చదువుకు సావిత్రిబాయి ఎంత ప్రాధాన్యం ఇచ్చారో.. అంత హీనంగా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలను చూస్తోందని విమర్శించారు. అందుకు ఉదాహరణ జన్మభూమికి పిల్లలను తరలించడమేనన్నారు.

కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పక్కి దివాకర్, రవిరెడ్డి, ఉత్తర, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉషాకిరణ్, కోలా గురువులు, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారూఖి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెయ్యి వెంకటరమణ, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి కాంతారావు, యువజన విభా గం రాష్ట్ర కార్యదర్శి ఆళ్ల శివగణేష్, యువజన విభాగం అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు గరికిన గౌరి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పీలా వెంకటలక్ష్మి, శ్రీదేవివర్మ, మళ్ల ధనలత, మహిళావిభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి యువశ్రీ, నగర అధికార ప్రతినిధి శ్రీదేవి, మైనార్టీ విభాగం నగర ప్రతినిధి షబీర బేగం, రాష్ట్ర నాయకుడు బొల్లవరపు జాన్‌వెస్లీ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ - రామునాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555



బంగ్లామెట్ట సమస్యను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కూర్మారావును వారిస్తున్న భీమిలి ఎస్ఐ శ్రీనివాస్



పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వేములవాడ సభలో డిమాండ్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలస్వామి నాయుడు



కె.నగరపాలెం సభలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మరుపిల్లి చిన్నను అడ్డుకుంటున్న పోలీసులు

ఖాకీల నీడలో 'జన్మభూమి'

తగరపువలస: పోలీసులను రక్షణకవచంగా చేసుకుని జన్మభూమి గ్రామసభలు జరిపించుకోవలసిన పరిస్థితి జీవీఎంసీ భీమిలి జోన్‌లో ఏర్పడింది. బంగ్లామెట్ట, కొండపేట 1,2 వార్డుల్లో జెడ్సీ బి.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో, చిల్లపేట 13వ వార్డులో ఈఈ వెంకటరావు ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభలు జరిగాయి. మూడున్నరేళ్లలో జన్మభూమి కమిటీల వలన ప్రభుత్వ పథకాలు టీడీపీయేతర ప్రజలకు అందకపోవడంతో అధికారుల దృష్టికి తమ సమస్యలు తీసుకుని వెళ్లాలనుకున్న వారికి టీడీపీ నాయకులు, పోలీసులు అడ్డుగా మారారు. సభ మొదలయ్యాక టీడీపీ, జన్మభూమి కమిటీల నాయకులు గొప్పలు చెప్పుకుంటూ పథకాలు అందజేశామని చెబుతుంటే పలువురు తమకు ఎక్కడ అందాయని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఎక్కడ మద్దతు ఇస్తారో అనే భయంతో ప్రతిపక్ష నాయకులను సభలకు ఆహ్వానించకపోవడం, వచ్చిన వారినీ మాట్లాడనీయకుండా పోలీసులతో అడ్డగించడం చేస్తున్నారు. బంగ్లామెట్ట సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు తమ్మిన కూర్మారావు, కుమిలి సూర్యనారాయణ మాట్లాడుతూ తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్యలను ఏకరువు పెట్టారు. హౌసింగ్ పేరుతో ఊరించడమే తప్ప పేదలకు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు కేటాయించిన పాపాన పోలేదన్నారు. చిల్లపేట 13వ వార్డులో వైఎస్సార్‌సీపీ పట్టణ ప్రధానకార్యదర్శి జీరు వెంకటరెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి బింగి కిరణ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిల్ల గణేష్‌రెడ్డి, నాయకులు డెక్కతి శ్రీనివాసరెడ్డి, చిల్ల సూరిబాబు, జీరు వేణుగోపాల్, శివారెడ్డి తదితరులు సమస్యలను ప్రస్తావించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొప్పల రమేష్, మాజీ అధ్యక్షుడు చిల్ల అప్పలసూరిరెడ్డి తో పాటు అధికారులు పాల్గొన్నారు.

ఐనాడలో..

పద్మనాభం: తునివలస, ఐనాడ, వెంకటాపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభలు జరిగాయి. ఐనాడ సభలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వసంతరాయుడు పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీ పత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ దామోదరరావు, మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు రమాదేవి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాజకీయం చేయకుండా స్థలాలు పంపిణీ చేయండి

ఆనందపురం : పెండింగ్‌లో ఉన్న ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని కోర్టు ఆదేశించినా అధికారులు పట్టించుకోకపోవడంపై వేములవాడ జన్మభూమి సభలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పలువురు ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి కోరాడ అప్పలస్వామి మాట్లాడుతూ సర్వే నం.151/1,155ల్లో ప్రభుత్వ భూమిలో లేఅవుట్ వేసినా 318మంది లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. కోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని, రాజకీయం చేయకుండా స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సభలో మండల ప్రత్యేకాధికారి రామరాజు, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు, ఎంపీపీ వరలక్ష్మి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బంటుబిల్లి మణిశంకర్ నాయుడు,మాజీ ఎంపీపీ రాజబాబు పాల్గొన్నారు.

తన్నుకు పోయిన భూములను ఇప్పించండి

తప్పుడు పత్రాలతో జిరాయితీ భూములు లాక్కొన్నారని, రెవెన్యూ అధికారులు సహకరించి పాసుపుస్తకాలు అందించి అన్యాయం చేశారని చందకలో జరిగిన సభలో బాధితులు ఆరోపించారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక సత్యం మాట్లాడుతూ పూర్వం నుంచి రైతులు సాగు చేసుకుంటున్న భూములను రికార్డులు తారుమారు చేసి ఆక్రమించారంటూ ఆరోపించారు. ప్రశ్నించినందుకు కేసులు బనాయించారని ఆరోపించారు. రైతులకు న్యాయం చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో బి.అరుణశ్రీ, ఆర్ఐ ప్రసన్నకుమార్, సర్పంచ్ అప్పలరాజు పాల్గొన్నారు.

వేలిముద్రలు పడకుంటే బియ్యం ఇవ్వరా?

- మహిళల నిరసన
- మంత్రి గంటాకు ఫిర్యాదు



బియ్యం అందడంలేదని మంత్రి గంటాకు తెలుపుతున్న దేవుడమ్మ

భీమునిపట్నం: వేలిముద్రలు సరిగ్గా పడట్లేదని రేషన్ డిపోల్లో బియ్యం ఇవ్వకపోతే మేం బతికేదెలా అని మంత్రి గంటా శ్రీనివాసరావును ప్రశ్నించారు మహిళలు. 14వ వార్డు రాయపాలెం వద్ద జరిగిన జన్మభూమిలో గండిబోయిన దేముడమ్మ మాట్లాడుతూ సంక్రాంతి దగ్గరకు వస్తోందని, ఎన్నిసార్లు తిరుగుతున్నా బియ్యం ఇవ్వట్లేదని ఆరోపించారు. ఆమెకు మద్దతుగా మహిళలంతా అదే సమస్యను సభలో లేవనెత్తారు. స్పందించిన మంత్రి వేలిముద్రలు పడకున్నా బియ్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడి పాఠశాల దెబ్బతినడంతో దూరప్రాంతానికి విద్యార్థులు వెళ్లడం ఇబ్బందువుతుందని తెలిసిందని, త్వరలోనే ఆ స్థలంలో కొత్త భవనం నిర్మిస్తామని చెప్పారు. జన్మభూమి ప్రత్యేకాధికారి వై.వి.అనురాధ, జెడ్సీ సన్యాసినాయుడు, అధికారులు పాల్గొన్నారు.

భవంతులకు సీఆర్‌జెడ్ నిబంధనలు వర్తించవా?

- తహసీల్దారును ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నల్లబాబు

కొమ్మాది (కె.నగరపాలెం): 'మంగమారిపేట కొండ ప్రాంతంలో మత్స్యకారులు ఇళ్లు నిర్మించుకుంటే పోలీసు బలగాలతో నేలమట్టం చేశారు. కానీ బీచ్ వెంబడి రిసార్టులకు ఎకరాల చొప్పున స్థలాలు మంజూరు చేస్తున్నారు. సంపన్నులు బీచ్ ఒడ్డున మేడలు కట్టుకున్నా అధికారులెందుకు చర్యలు తీసుకోరు? పేదలకేనా సీఆర్‌జెడ్ నిబంధనలు' అంటూ వైఎస్సార్‌సీపీ నాయకుడు వాసుపల్లి నల్లబాబు తహసీల్దారు గంగాధరరావును నిలదీశారు. కె.నగరపాలెం పంచాయతీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నల్లబాబు ప్రశ్నించడంపై తహసీల్దారు కాస్త అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు వివరించటానికి అధికారుల వద్దకు వస్తున్న ఎమ్. చిన్నాను పోలీసులు అడ్డగించారు. వీటితో సమావేశం కాస్త గందరగోళం ఏర్పడింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ అప్పారావు, ఎమ్‌పీపీ కృష్ణవేణి, సర్పంచ్ గరికిన సుధ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను నిలదీస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు నల్లబాబు

ఉపాధ్యాయినులకు సత్కారం

పద్మనాభం/మధురవాడ/తగరపువలస: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం విద్యాసంస్థల్లో నిర్వహించారు. రేవిడి జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయినులు సూర్యకుమారి, మల్లేశ్వరి, సుభాషిణిలను హెచ్‌ఎం రాము ఆధ్వర్యంలో సత్కరించారు. సామయ్యవలస స్కూల్లో సూర్యకుమారిని, కృష్ణాపురంలో ఉమామహేశ్వరి, కృష్ణవేణిలను హెచ్‌ఎం రమేష్ సన్మానిం చారు.



మధురవాడ గురుకుల కళాశాలలో మహిళా అధ్యాపకులను సత్కరించిన అధ్యాపకులు

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో..

మధురవాడలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మహిళా అధ్యాపకులను సన్మానించారు. ప్రిన్సిపాల్ రూపావతి, వైస్ ప్రిన్సిపాల్ రమణ పాల్గొన్నారు.

తాళ్లవలసలో విద్యార్థినుల సత్కారం

భీమిలి మండలం తాళ్లవలస జెడ్పీహైస్కూల్‌కు బుధవారం కొత్తగా వచ్చిన తెలుగు ఉపాధ్యాయిని రమాదేవిని విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్‌ఎం ఆచార్యులు పాల్గొన్నా రు. బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో హెచ్ అప్పలరాజు సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు.

పండగకు మరిన్ని బస్సులు

మధురవాడ: ఏపీఎస్‌ఆర్‌టీసీ మధురవాడ డిపో నుంచి సంక్రాంతి పండగ సందర్భంగా ముఖ్యమైన ప్రదేశాలు, దూర ప్రాంతాలకు మరిన్ని బస్సులు నడపనున్నట్టు డిపో మేనేజర్ డి. వెంకటరమణ చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నడుపుతున్న బస్సులకు అదనంగా ప్రయాణీకుల రద్దీ బట్టీ మరిన్ని బస్సులు నడుపుతామన్నారు. వివరాలకు 89782 00455, 89850 73200 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైతుబజారు, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

తగరపువలస: మంత్రి గంటా శ్రీనివాసరావు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు చిట్టివలస జూట్ కార్మికులకు న్యాయం చేయడంతో పాటు తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్, రైతుబజారు ఏర్పాటు చేయాలని సీపీఐ నగర సమితి కార్యదర్శి మరుపిల్లి పైడిరాజు డిమాండ్ చేశారు. బుధవారం చిట్టివలస గుజ్జు రామునాయుడు భవన్‌లో జరిగిన సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 9 నుంచి మూడురోజుల పాటు పాడేరులో జరిగే జిల్లా మహాసభల్లో జిల్లాలోని ముఖ్య సమస్యలు చర్చిస్తామన్నారు.

స్వచ్ఛత సారథులకు సత్కారం

పద్మనాభం: తునివలసను ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దడంలో తమ వంతు సేవలందించిన అధికారులు, ప్రజాప్రతినిధులను సర్పంచ్ ఆర్.ఎ.ఎన్.మూర్తి బుధవారం సన్మానించారు. మండల ప్రత్యేక అధికారి డి.నాగేశ్వరరావు, ఎంపీపీ కె.పద్మ, జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో నిర్మలాదేవి, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రం జిల్లా రిసోర్సు పర్సన్ సంతోషం. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్ కుమార్‌లను దుశ్శాలువలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

బాధిత కుటుంబానికి సాయం

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో ఇటీవల ఇల్లు కాలిపోయిన కాళ్ల సన్యాసి కుటుంబానికి టీడీపీ భీమిలి కన్వీనర్ బుధవారం రూ.5వేలు అందించారు.

కృష్ణ బాక్సింగ్ క్లబ్‌కు పతకాలు

తగరపువలస: విశాఖ ఉత్సవ్‌లో చిట్టివలస కృష్ణ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులకు రజత, 2 కాంస్య పతకాలు లభించాయి. విజేతలు సురేష్, ఎల్లాజీ, తరుణ్‌లను కోచ్ దినేష్ అభినందించారు.

దోమ తెరల పంపిణీలో చేతివాటం

- జన్మభూమి కమిటీలదే పెత్తనం
- పదుల సంఖ్యలో తన్నుకుపోయిన 'తమ్ముళ్లు'


దోమతెరలను పంపిణీ చేస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సాక్షి, విశాఖపట్నం: వచ్చిన ఏ అవకాశాన్నీ తెలుగు తమ్ముళ్లు వదులు కోవడం లేదు. ఇప్పటికే పెన్షన్లు, ప్రభుత్వ పథకాల మంజూరులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వీరు దోమ తెరల పంపిణీలోనూ తలదూర్చారు. జన్మభూమి కమిటీల అవతారమెత్తి పెత్తనం చెలాయిస్తున్నారు. పేదలకు ఇవ్వాల్సిన దోమతెరలను తన్నుకుపోతున్నారు. కాదంటే ఏ తంటా వస్తుందోనన్న భయంతో జీవీఎంసీ అధికారులు, సిబ్బంది వారికి సహకరిస్తున్నారు. నగరంలో దోమల స్వైర విహారంతో కొన్నేళ్లుగా మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఏటా పెద్ద సంఖ్యలో నగర వాసులు వీటి బారిన పడుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరికొందరు వేలు, లక్షల రూపాయలు వైద్యానికి వెచ్చించి అప్పుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో మునుపెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది విశాఖ నగరంలోనూ దోమతెరల పంపిణీ చేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 2015లో జీవీఎంసీ పరిధిలో నమోదైన మలేరియా కేసుల ఆధారంగా దోమతెరలను అందజేసేందుకు సిద్ధమైంది. ఆ ఏడాది నగరంలో 2,699 మలేరియా కేసులు నమోదయ్యాయి. ప్రతి వెయ్యి జనాభాలో రెండు మలేరియా కేసులు రికార్డయిన ఏరియాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ లెక్కన నగరంలోని మలేరియా ప్రభావిత మంగాపురం కాలనీ, శివాజీపాలెం, పితాపురం కాలనీ, ఎల్లమ్మతోట, కొబ్బరితోట, నెహ్రూ బజార్, బురుజుపేట, పెద జాలరిపేట, ఫిషింగ్ హార్బర్, అల్లిపురం, మధురవాడ వాంబే కాలనీ తదితర 71 ప్రాంతాలను గుర్తించింది. ఆయా చోట్ల పంపిణీ చేయడానికి వియత్నాంలో తయారైన లక్షా 27 వేల 462 దోమ తెరలను నౌక ద్వారా విశాఖ పంపించింది. డిసెంబర్ ఆరంభం నుంచి జీవీఎంసీ అధికారులు వీటి పంపిణీని ప్రారంభించారు. వాస్తవానికి పది రోజుల్లోనే ఆయా ప్రాంతాల్లో సరఫరా పూర్తి చేయాల్సి ఉన్నా పలు కారణాల వల్ల డిసెంబర్ నెలాఖరు వరకూ కొనసాగించారు.

తన్నుకుపోయిన తమ్ముళ్లు..

వియత్నాంలో తయారైన ఈ దోమతెరలకు లాంగ్ లాస్టింగ్ ఇన్సెక్టిసైడల్ మందు పూత ఉండడం వల్ల దోమలు వీటి దరిచేరవు. పైగా మూడేళ్ల పాటు ఈ మందు ప్రభావం ఉంటుంది. ఒక్కో దోమతెర ఖరీదు దాదాపు రూ.500 విలువ చేస్తుంది. దీంతో వీటిపై తెలుగు తమ్ముళ్ల కళ్లు పడ్డాయి. ఆయా ప్రాంతాల్లో చక్రం తిప్పుతున్న జన్మభూమి కమిటీల నేతలు రంగప్రవేశం చేశారు. స్థానికులకు పంపిణీ చేయడానికి ముందే పదుల సంఖ్యలో తన్నుకుపోయారు. దీంతో ఆయా చోట్ల చాలా మంది పేదలకు ఇవి అందకుండా పోయాయి. జీవీఎంసీ సిబ్బంది దోమతెరల పంపిణీపై విస్తృత స్థాయి ప్రచారం చేయకపోవడం కూడా ఈ పరిస్థితికి కారణమన్న ఆరోపణలున్నాయి. ఒక ఇంట్లో నలుగురుంటే రెండు దోమతెరలు అందజేయాలి. పిల్లలకు చిన్నవి, పెద్దలకు పెద్దవి వేర్వేరుగా ఇవ్వాలి. కానీ చాలాప్రాంతాల్లో ఒక్కో దోమతెరనే పంపిణీ చేసినట్టు తెలుస్తోంది. డిసెంబర్ 31తో పంపిణీ పూర్తి చేయాల్సి ఉన్నా బుధవారం నాటికి కూడా ఇంకా జరుగుతూనే ఉంది.



ఎదురు చూస్తున్నా ఇవ్వలేదు..

నిత్యం దోమలతో ఇబ్బంది పడుతున్నాం. దోమతెరలు ఇస్తున్నారని సంతోషించాం. ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నాం. ఇదిగో అదిగో అన్నారు. ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పుడేమో ఇక ఇవ్వరంటున్నారు. దోమతెరలు మాలాంటి అర్హులకు ఇవ్వకుండా ఎవరికిచ్చారో అధికారులు చెప్పాలి.

సీహెచ్. శేషవాణి,
అల్లిపురం



టీడీపీ నేతలు చెప్పిన వారికే ఇచ్చారు..

జీవీఎంసీ సిబ్బంది దోమతెరలను టీడీపీ నేతలు సిఫార్సు చేసిన వారికే ఎక్కువగా ఇచ్చారు. కొంతమంది టీడీపీ నాయకులు పదుల సంఖ్యలో వీటిని తీసుకెళ్లిపోయినట్టు మా దృష్టికి వచ్చింది. దోమతెరల పంపిణీపై సరైన ప్రచారం కూడా లేదు. ఎక్కడ ఇస్తున్నారో చెప్పలేదు. వీటి పంపిణీలో పారదర్శకత పాటించలేదు. దీనివల్ల అర్హులైన పేదలకు అందకుండా పోయాయి.

– గంగారావ్,
సీపీఎం నగర కార్యదర్శి



ఆధార్‌లు తీసుకునే పంపిణీ ..

ఆధార్ కార్డులు తీసుకునే దోమతెరలు పంపిణీ చేశాం. వారి సంతకాలు కూడా తీసుకున్నాం. వీటి పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేదు. రాజకీయ ఒత్తిళ్లు లేవు.

– డా.ఎ.హేమంత్‌కుమార్,
సీఎంహెచ్‌వో జీవీఎంసీ

అర కొరగా ఇచ్చారు..

దోమ తెరలను కుటుంబానికి ఒకటి చొప్పున మాత్రమే ఇచ్చారు. ఎక్కువ మంది కుటుంబ సభ్యులు వున్న వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నలుగురు ఉన్న ఇంటికి రెండు దోమ తెరలు అందించాలనే ప్రభుత్వ నిబంధన కూడా ఉంది.

– వి.చిన్నయ్య, గణేష్‌నగర్

టౌన్ ప్లానింగ్‌లో పదోన్నతులు

విశాఖసిటీ: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో 2017–18 సాధారణ బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా జీవీఎంసీలో ఇద్దరికి పదోన్నతులు లభించాయి. డిప్యూటీ డైరెక్టర్ల హోదాలో ఉంటూ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో డీసీపీలుగా పనిచేస్తున్న బీర సురేష్‌కుమార్, ఏ. ప్రభాకరరావులకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పించారు. ఇకపై జీవీఎంసీ సిటీ ప్లానర్‌లుగా సురేష్‌కుమార్, ప్రభాకరరావులు వ్యవహరించనున్నారు. అదే విధంగా గుంటూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్‌గా విధులు నిర్వర్తిస్తున్న పసుపర్తి ప్రదీప్ కుమార్‌ను వుడా అడిషనల్ చీఫ్ అర్బన్ ప్లానర్ గా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కరికల వలవన్ ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ సిటీ ప్లానర్లుగా పదోన్నతులు పొందిన సురేష్‌కుమార్, ప్రభాకరరావులు పనిచేసే జోన్లను మార్చే అవకాశముంది. రెండు మూడు రోజుల్లో కమిషనర్ హరినారాయణన్ దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

బాలుడి అదృశ్యం

ఆరిలోవ(విశాఖ తూర్పు): ఓ బాలుడు అదృశ్యమైనట్టు ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. వివరాలిలా ఉన్నాయి. మూడో వార్డు పరిధి చాకలి పందుల ఫారానికి చెందిన సతీష్(10) స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. రోజులాగే ఈనెల 2న ఉదయం పాఠశాలకు వెళ్లాడు. బాలుడి తల్లి కూలీ పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి కుమారుడు కనిపించకపోవడంతో చుట్టు పక్కలవారిని, బంధువులను ఆరా తీసింది. పాఠశాల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంది. ఎక్కడా కుమారుడి ఆచూకీ లేకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌చార్జ్ సీఐ షణ్ముఖరావు తెలిపారు

బీసీ సంఘాల విచ్ఛిన్నానికి కుట్ర

విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న పోలాకి శ్రీనివాసరావు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): బీసీ ఉద్యమాన్ని అణచివేయడానికి, బీసీ సంఘాలను విచ్ఛిన్నం చేయడానికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నాయని విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు ఆరోపించారు. విద్యు త్ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న తనను, కార్యదర్శిగా ఉన్న పరిగ వెంకటేశ్వర్లను తొలగిస్తున్నట్టు సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గౌరవ అధ్యక్షుడిగా నియమించబడ్డ ఆర్.కృష్ణయ్య రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రాంతీయ సెంటిమెంట్ బలంగా ఉన్న నేపథ్యంలో గత నెల 27న జరిగిన సెంట్రల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తిని నియమించేందుకు తీర్మానించడమైందన్నారు. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ఉండదని, ఆర్.కృష్ణయ్య టీడీపీ ఎమ్మెల్యేగా కొనసాగడం సంఘానికి రాజకీయ ముద్ర పడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కృష్ణయ్య ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. సంఘం ప్రతినిధులందరూ సభ్యులచే ఎన్నుకోబడ్డారని, అటువంటి జిల్లా కమిటీలను కొత్తగా ప్రకటిస్తాననడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీలను రద్దు చేసే అధికారం కృష్ణయ్యకు అధికారం ఉందా? అని ప్రశ్నించారు. సమావేశంలో పలువురు విద్యుత్ బీసీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌ను సందర్శించిన సీనియర్ పాత్రికేయులు

అచ్యుతాపురం(యలమంచిలి): ప్రముఖ దినపత్రికల సీనియర్ జర్నలిస్టులు బ్రాండిక్స్ పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమ ఇండియన్ పార్టనర్ దొరైస్వామి ఆహ్వానం మేరకు హైదరాబాద్ నుంచి సీనియర్ పాత్రికేయులు ఎస్.వెంకట నారాయణ, కె.రామచంద్రమూర్తి (సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్), రమేష్ (ఈనా డు) బుధవారం బ్రాండిక్స్‌ను సందర్శించారు. పరిశ్రమలో వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. బ్రాండెక్స్ అపెరెల్ ఇండియా ఫుడ్‌కోర్టులో పవర్‌పాయింట్ ద్వారా బ్రాండెక్స్‌లో ఉత్పత్తులు చేపడుతున్న 8 పరిశ్రమల వివరాలను యాజమాన్యం తెలియజేసింది. అక్కడ నుంచి బ్రాండెక్స్ 1,2,3 పరిశ్రమలు, పాయనీర్, క్వాంటమ్, సీడ్స్ పరిశ్రమలను సందర్శించారు. వ్యర్థాలను శుద్ధిచేసే ప్లాంట్, సోలార్‌విద్యుత్ ప్లాంట్‌లను పరిశీలించారు. దుస్తులు తయారుచేస్తున్న మహిళలతో మాట్లాడారు. అనంతరం బ్రాండిక్స్ సంస్థ సీఎస్సార్ నిధులతో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల వివరాలను దొరైస్వామి వారికి వివరించారు. అచ్యుతాపురంలో వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో బ్రాండిక్స్ యాజమాన్యం నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఉచిత కంటివైద్యశిబిరం, బాలికల వైద్యశిబిరాల నిర్వహణను వారు ప్రశంసించారు.



విశాఖ ఉక్కులో 10 శాతం పెట్టుబడుల ఉపసంహరణ

- ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు ఉక్కు శాఖ మంత్రి సమాధానం

సాక్షి, విశాఖపట్నం: విశాఖ ఉక్కు పరిశ్రమలో 10 శాతం పెట్టుబడులను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించనున్నట్టు ఉక్కు శాఖ సహాయ మంత్రి విష్ణుదేవసాయి స్పష్టం చేశారు. రాజ్యసభలో వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి వేసిన ప్రశ్నకు ఉక్కు శాఖ సహాయ మంత్రి సమాధానం ఇచ్చారు. విశాఖ ఉక్కులో పెట్టుబడుల ఉపసంహరణ మొదలైందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిపాదనకు 2012లోనే అప్పటి యూపీఏ ప్రభుత్వంలోనే ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ(సీసీఈఏ) సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని ఉక్కుమంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని అనుసరించి రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్ఎల్)లో ప్రభుత్వానికి ఉన్న వంద శాతం వాటాలో 10 శాతం పెట్టుబడులను ఐపీవో ద్వారా విక్రయించనున్నట్టు చెప్పారు. విశాఖ ఉక్కు నష్టాలకు ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, ఉక్కు ఉత్పాదనల అమ్మకాల్లో క్షీణత, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన బొగ్గు ధరలు, అంతర్జాతీయంగా ఉక్కు పరిశ్రమ ఏర్పడిన మాంద్యం ప్రధాన కారణాలని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో దేశీయ ఉక్కు పరిశ్రమను పరిరక్షించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఉక్కు వాణిజ్యానికి సంబంధించి దిగుమతులపై యాంటీ డంపింగ్ డ్యూటీ విధించడం, ఉక్కు దిగుమతులకు కనీస ధరను నిర్ణయించడం, క్వాలిటీ కంట్రోల్ చర్యల ద్వారా ఉక్కు ఉత్పాదనలు, దిగుమతులు బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నిబంధనలు విధించడం, ప్రభుత్వం వినియోగం కోసం కొనుగోలు చేసే ఉక్కు ఉత్పాదనలన్నింటినీ తప్పనిసరిగా దేశీయ ఉక్కు పరిశ్రమల నుంచి మాత్రమే సేకరించే విధానాన్ని ప్రకటించడం వంటి పలు చర్యలను ప్రభుత్వం చేపట్టినట్టు మంత్రి వివరించారని ఎంపీ విజయసాయిరెడ్డి బుధవారం ఇక్కడ విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్వీయూ, ఎస్కేడీయూ శుభారంభం

- సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ మెన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం
- పది వేదికల్లో పోటీలు
- తలపడుతున్న ఐదు రాష్ట్రాల వర్సిటీ జట్లు

విశాఖ స్పోర్ట్స్: సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ మెన్ క్రికెట్ టోర్నీలో శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి), శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ(అనంతపురం) జట్లు శుభారంభం చేశాయి. రెండో రౌండ్‌లో కేరళ యూనివర్సిటీతో ఎస్వీయూ తలపడనుంది. విశాఖ వేదికగా బుధవారం ప్రారంభమైన ఈ టోర్నీలో ఐదు రాష్ట్రాలకు చెందిన 98 జట్లు పోటీపడుతున్నాయి. విశాఖ వేదికగా ఐదు గ్రౌండ్లు, విజయనగరం జిల్లా వేదికగా ఐదు గ్రౌండ్లలో ఈ మ్యాచ్‌లు జరుగుతుండగా నాలుగు పూల్స్‌లో ఈ జట్లు తలపడుతున్నాయి. ఏయూ ఆతిథ్యమిస్తున్న ఈ నాకవుట్ వన్డే ఫార్మేట్ టోర్నీలో ప్రీ క్వార్టర్స్ వరకూ ఇన్నింగ్స్‌కు 25 ఓవర్లుగా పోటీలు జరుగుతాయి.

ఏ పూల్ రౌండ్ విజేతలు వీరే..

పుదుచ్చేరి వర్సిటీ..

ఏ పూల్‌లో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో పుదుచ్చేరి యూనివర్సిటీ మూడు వికెట్ల తేడాతో కన్నూర్ యూనివర్సిటీపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కన్నూర్ యూనివర్సిటీ 104 పరుగులకు ఆలౌటైంది. ప్రతిగా పుదుచ్చేరి వర్సిటీ ఏడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.

శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ..

ఎస్కేడీయూ ఎనిమిది వికెట్ల తేడాతో వెల్ టెక్ యూనివర్సిటీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెల్ టెక్ వర్సిటీ 16 ఓవర్లలోనే 92 పరుగులకు ఆలౌటైంది. ప్రతిగా ఎస్కేడీయూ రెండే వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది.

కేరళ వర్సిటీ..

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కేరళ యూనివర్సిటీ ఐదు వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేసింది. ప్రతిగా ఎంఎస్ యూనివర్సిటీ 122 పరుగులకే ఆలౌటైంది.

శ్రీవేంకటేశ్వర వర్సిటీ..

ఎస్వీయూ ఆరు వికెట్ల తేడాతో మణిపాల్ యూనివర్సిటీపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మణిపాల్ వర్సిటీ మరో ఓవర్ మిగిలివుండగానే 111 పరుగులకు ఆలౌటైంది. ప్రతిగా ఎస్వీయూ నాలుగు వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది.

భారతీయార్ వర్సిటీ..

భారతీయార్ యూనివర్సిటీ 36 పరుగుల తేడాతో క్రీస్తు యూనివర్సిటీపై విజయం సాధించింది. టాస్ గెలిచిన క్రీస్తు వర్సిటీ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారతీయార్ వర్సిటీ నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. ప్రతిగా క్రీస్తు వర్సిటీ ఎనిమిది వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసి ఓడింది.

మైసూర్ వర్సిటీ..

తమిళనాడు డాక్టర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ ఆఫ్ మైసూర్ జట్ల మధ్య జరిగిన పోటీలో మైసూర్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. అంబేద్కర్ వర్సిటీ 25 ఓవర్లలో 132 పరుగులు చేయగా, మైసూర్ జట్టు 13.4 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా 133 పరుగులు చేసి ఘన విజయాన్నందుకుంది.

అగనంపూడిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్



రఘు కళాశాలకు చెందిన రంజీ క్రీడాకారుడు పృథ్వీరాజుకు నగదు పురస్కారం అందిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు



పోటీల ప్రారంభోత్సవానికి హాజరైన విద్యార్థులు

- గచ్చిబౌలి తరహాలో 150 ఎకరాల్లో నిర్మాణం
- సౌత్‌జోన్ అంతర వర్సిటీ క్రికెట్ టోర్నీ ప్రారంభంలో మంత్రి గంటా వెల్లడి

తగరపువలస(భీమిలి): గచ్చిబౌలి తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో అగనంపూడివద్ద 150 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించనున్నట్టు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం, రఘు ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించనున్న సౌత్‌జోన్ అంతర వర్సిటీ క్రికెట్ పోటీలను ఆయన పావురాలు, బెలూన్లను ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడలవైపు మొగ్గు చూపాలని సూచించారు. ఫిజికల్ లిటరసీ విద్యకు మార్కులు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల రంజీ జట్టులో స్థానం సంపాదించిన రఘు కళాశాల విద్యార్థి వై పృథ్వీరాజ్‌కు మంత్రి చేతుల మీదుగా రూ.20 వేల నగదు బహుమతిని కళాశాల యాజమాన్యం అందించింది. ఏయూ వీసీ జీ నాగేశ్వరరావు మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ రెండు ప్రతిష్టాత్మకమైన క్రీడల నిర్వహణను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అప్పగించిందని తెలిపారు. రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ తమ విద్యార్థుల్లో ఏడుగురు జేఎన్‌టీయూ క్రికెట్ జట్టుకు, ఇద్దరు రంజీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. ఈ నెల 12 వరకు జరిగే ఈ పోటీల్లో ఐదు రాష్ట్రాలకు చెందిన 98 జట్లు పాల్గొంటున్నాయి. ఏయూ క్రీడా విభాగాధిపతి ఎన్ విజయమోహన్ క్రీడాపోటీల నిర్వహణ గురించి వివరించారు.

అనంతరం టోర్నీ ప్రారంభోత్సవంలో భాగంగా క్రీడా పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ-కే ఉపకులపతి వీవీఎస్ కుమార్, ఏయూ రిజిస్ట్రార్ వీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ సంఘం ఆరోపణలపై స్పందన

విశాఖ స్పోర్ట్స్: జిల్లా, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘాల్లో కుమ్ములాటలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మంగళవారం రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు ప్రస్తుత అధ్యక్షునికి షోకాజ్ నోటీస్ ఇచ్చామని, విశాఖ వేదికగా నిర్వహిస్తున్న సీనియర్ అంతర జిల్లాల ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహణ అధికారులను, క్రీడాకారులను తప్పుదోవ పట్టించేందుకే అని పేర్కొంటూ ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. దానికి స్పందించిన జిల్లా, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు కే గోపాలకృష్ణ స్పందిస్తూ 'మాకు ఎలాంటి స్టాండింగ్ ఆర్డర్స్ ఏ కోర్టు నుంచి జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఎన్నికలు జరపరాదని నేటికి అందలేదు' అని పేర్కొన్నారు. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘ కార్యదర్శి శ్రీని వాసులు అనే వ్యక్తి గత మూడేళ్లుగా సంఘం సర్వసభ్య సమావేశానికి హాజరు కాని కారణంగా సంఘం బైలాస్ ప్రకారం ఆయన పదవిలో కొనసాగేందుకు అనర్హుడన్నారు. ఇదే విషయమై కోర్టు తీర్పు వచ్చిందన్నారు. డిసెం బర్ 10న నెల్లూరులో జరిగిన సమావేశంపై కోర్టు ఇంజ క్షన్ ఆర్డర్ ఇచ్చిందని గుర్తుచేశారు. డిశంబర్ 9న సంఘ సంయుక్త కార్యదర్శి, ప్రస్తు తం కార్యదర్శిగా వ్యవహరిస్తున్న హుస్సేన్ సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ ఫుట్‌బాల్ మీట్‌ను విజయనగరంలో నిర్వహించేందుకు రాష్ట్ర సం ఘానికి నివేదించారు. అయితే చివరి నిమిషంలో విజయనగరం జిల్లా కార్యదర్శి మ్యాచ్‌ల నిర్వహణకు అనాసక్తి తెలపడంతో 27న రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలకు విషయం తెలియపరిచి విశాఖలో నిర్వహించేందుకు సన్నాహాలు జరిగాయన్నారు.

హెల్త్ వర్సిటీపై గీతం జట్టు విజయం

సాగర్‌నగర్(విశాఖ తూర్పు): గీతం వర్సిటీలో కొనసాగుతున్న సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో భాగంగా బుధవారం జరిగిన పోటీల్లో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీపై గీతం జట్టు విజయం సాధించింది. 2–0 స్కోరుతో ఘన విజయాన్ని నమోదు చేసుకొంది. గీతం జట్టు క్రీడాకారిణులు రవీనా, ఏ అలేఖ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.



టెన్నిస్ పోటీలో గీతం జట్టు క్రీడాకారిణి రవీనా

ప్రీ క్వార్టర్ ఫైనల్ ఫలితాలు..

జేఎన్‌టీయూ హైదరాబాద్ జట్టుపై ఎన్ఆర్ఎం వర్సిటీ జట్టు 2–0 స్కోరుతో విజయం సాధించగా, రాయలసీమ జట్టుపై ఆంధ్ర విశ్వవిద్యాలయం జట్టు 2–0 స్కోరుతో, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టుపై గీతం జట్టు 2–0 స్కోరుతో, కాలికట్ విశ్వవిద్యాలయం జట్టుపై భారతీయర్ జట్టు 2–0 స్కోరుతో విజయాలను నమోదు చేశాయని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు.

మద్యం మహమ్మారిపై ఉద్యమానికి తెర!

కంచరపాలెంలో దుకాణం తరలింపునకు సిద్ధం

కంచరపాలెం(విశాఖ ఉత్తర): మద్యం దుకాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ 11 రోజులుగా వినూత్న రీతిలో చేపడుతున్న నిరసనకు బుధవారంతో తెరపడింది. జాతీయ రహదారిపై 37వ వార్డు కంచరపాలెం ఇందిరానగర్–5లో మద్యం దుకాణ తరలింపునకు ధాన్ ఫౌండేషన్ ద్వారక మహిళా సంఘం, ఇందిరానగర్ గ్రామస్తులు ఉద్యమ కృషి ఫలించింది. కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు గణేష్ సిండికేట్‌కు చెందిన జల్సా బార్ అండ్ రెస్టారెంట్‌ను సిద్ధం చేయడంతో వారు సంయుక్త ఆధ్వర్యంలో దుకాణం వద్ద నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. సిండికేట్ వ్యాపారులు దుకాణ ఏర్పాటును విరమింపజేసుకోవడంతో మహిళలు ఆందోళనను విరమించారు. ఇంటి యాజమానుల భరోసాతో మద్యం దుకాణం వద్ద గ్రామాధ్యక్షుడు నీలి రవి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. మద్యం దుకాణాల యాజమానులతో చర్చించాక వారు తరలింపునకు అంగీకరించడంలో అందరి కృషికి అభినందనీయమన్నారు. దుకాణంలో సామగ్రిని తరలించాక కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో నీలి అనసూయ, కర్రి లక్ష్మి, మణిక్యమ్మ, ఈశ్వరి, అనురాధ, శాంతి, భారతి, నూకాలమ్మ, ఆనంద్‌కుమార్‌రెడ్డి, కొప్ప రమణ, సురేష్, శ్రీను, రామకృష్ణ, బుజ్జి, మాధవి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



ఇందిరానగర్-5లో మద్యం దుకాణంలోని సామగ్రిని తరలిస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

టార్గెట్ బాల్ విజేతలకు మంత్రి అభినందన

మద్దిలపాలెం(విశాఖ తూర్పు): జాతీయ స్థాయి టార్గెట్ బాల్ విజేతలను రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అభినందించారు. బుధవారం ప్రభుత్వ అతిథి గృహంలో క్రీడాకారులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో ప్రతిభ పాటవాలు ప్రదర్శించే క్రీడాకారులకు ప్రభుత్వపరంగా అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. ఏపీ టార్గెట్ బాల్ బాలుర, బాలిక జట్టు వరుస విజయాలు సాధించడం ప్రశంసనీయమన్నారు. ఏపీ టార్గెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్ బాబులు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో నాలుగుసార్లు రాష్ట్రజట్టు విజయం సాధించడం గర్వకారణమన్నారు. క్రీడాకారుల ప్రతిభ పాటవాలను ప్రభుత్వం గుర్తించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. విశాఖ వేదికగా జాతీయ స్థాయి పోటీలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రిని క్రీడాకారుల బృందం ఘనంగా సత్కరించింది.



టార్గెట్ బాల్ విజేతలతో మంత్రి గంటా, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

తైక్వాండో శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన జీసీడీవో

మధురవాడ(భీమిలీ): చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ఎం ఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌమార బాలికల ఆత్మరక్షణ శిక్షణ శిబిరాన్ని బుధవారం సాయంత్రం రాష్ట్ర గర్ల్ చైల్డ్ డెవలెప్‌మెంట్ అధికారి(జీసీడీవో), సెల్ఫ్ డిఫెన్స్ ట్రెనింగ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ పీ గేత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఈ పాఠశాలతో పాటు ఎండాడ, ఇతర ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి.. శిక్షణ జరుగుతున్న తీరు, ఏ మేరకు నేర్చుకున్నారు, ఏ విధంగా ఉపయోగపడుతుంది తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాజబాబు, జయప్రద, పీడీ రాము, అసిస్టెంట్ జీసీడీవో, ఎం భారతి, తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అచ్యుతరెడ్డి, భీమిలి నియోజకవర్గ తైక్వాండో అసోసియేషన్ ఇన్‌చార్జ్ ఆనంద్ పాల్గొన్నారు.



చంద్రపాలెం హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న జీసీడీవో గీత

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?

పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫిజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫిజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫిజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.


First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.



3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt





C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2


9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి





F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు. – సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు. – చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి